ప్రజాశక్తి

బుధవారం 31 జనవరి 2024 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

'చెవిరెడ్డికి' కీలక బాధ్యతలు..?

'నో' చెప్పిన బాలినేని..!

- ఇప్పుడు రీజినల్ కోఆర్డినేటర్.. తర్వాత ఎంపీ టిక్కెట్
- బాలినేనికి చెప్పిన పార్టీ నేతలు సజ్జల, విజయసాయిరెడ్డి
- మీ ఇష్టమొచ్చినట్లు పోతే పట్టాలు ఇచ్చి తప్పుకుంటానని వెల్లడి
- ఒంగోలు కేంద్రంగా ఉత్కంఠగా మారిన వైసిపి రాజకీయం



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

చిత్తూరు జిల్లాకు చెందిన చెవిరెడ్డి భాస్కర రెడ్డికి ఇప్పుడు పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ పదవి.. తర్వాత ఒంగోలు ఎంపీ టిక్కెట్టు ఇవ్వాలనే సిఎం జగన్ నిర్ణయంపై మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి తీవ్రంగా విభేదించారు. అంగీకరించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ఆయన కింద మేము పనిచేయాలా? ఇదేం పద్ధతి.? మీరే ఆలోచించండి? పార్టీ కోసం మేము ఎంత చేశామో మరిచిపోయారా? అంటూ బాలినేని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం నాడు పార్టీ ముఖ్య నేతలు సజ్జల రామకృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డితో మాజీ మంత్రి బాలినేని భేటీ అయ్యారు. ఒంగోలు ఎంపీ టిక్కెట్టు మాగుంటకు ఇవ్వాలని బాలినేని కొద్ది రోజులుగా ▶ 2లో

ప్రైవేటు వ్యక్తులతో కలిసి

మైనింగ్ అధికారుల దాడులు

- వివాదాస్పదంగా గ్రానైట్ క్వారీల్లో తనిఖీలు
- అధికారుల తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే ఏలూరి
- అధికారులు వచ్చిన కారులో కారం పొట్లాలు
- ఎమ్మెల్యేపై దాడికి యత్నించిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



కారం పొట్లాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

నెల్లూరు, కృష్ణా జిల్లాల నుండి వచ్చిన మైనింగ్ అధికారులు ప్రైవేటు వ్యక్తులతో కలిసి టిడిపి సానుభూతిపరుల గ్రానైట్ పరిశ్రమలపై దాడులు చేయడం ఉద్రిక్తతకు దారితీసింది. అధికారులు వచ్చిన కారుల్లో కారం పొట్లాలు, కర్రలు ఉండటం వివాదాస్పదమైంది. అక్కడికి వచ్చిన పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు అధికారుల తీరును తీవ్రంగా ఖండించారు. ప్రైవేట్ వ్యక్తులతో కలిసి తనిఖీ చేయడాన్ని ప్రశ్నించారు. ప్రైవేటు వ్యక్తులు ఎమ్మెల్యేపై దాడికి యత్నించగా ఒకరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

కృష్ణా జిల్లా మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.ప్రతాప్‌రెడ్డి, నెల్లూరు జిల్లా విజిలెన్స్ అస్సిస్టెంట్ డైరెక్టర్ ఎం.బాలాజీనాయక్ తమ సిబ్బందితో కలిసి రెండు టీమ్‌లుగా ఏర్పడి మార్టూరు, బల్లికురవ మండలం, వేమవరం గ్రానైట్ పరిశ్రమలలో తనిఖీలు నిర్వహించడానికి వెళ్లారు. ఈ క్రమంలో మార్టూరు సమీపంలోని నాగరాజుపల్లి రోడ్డులో టిడిపి నాయకుడు కామేపల్లి జనార్ధన్‌కి చెందిన అనంత గ్రానైట్ పరిశ్రమలో నెల్లూరు జిల్లా విజిలెన్స్ ఎడి బాలాజీ నాయక్ ప్రైవేట్ కారులో వచ్చి తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అక్కడకు చేరుకున్న గ్రానైట్ అసోసియేషన్ ప్రతినిధులు తమ వద్ద అన్ని అనుమతులు ఉన్నప్పటికీ తనిఖీల పేరుతో వేధించడం సరికాదన్నారు. టిడిపికి చెందిన గ్రానైట్ ▶ 2లో

ప్రజాస్వామ్య పరిరక్షణే నిజమైన నివాళి



మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు

మహాత్మాగాంధీకి నివాళులర్పించిన సిపిఎం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

లౌకికతత్వం, ప్రజాస్వామ్య పరిరక్షణే మహాత్మా గాంధీజీకి నిజమైన నివాళి అని పలువురు సిపిఎం నాయకులు పేర్కొన్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో ఒంగోలు బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ వద్ద ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం భారత రాజ్యాంగాన్ని, సార్వభౌమాధికారాన్ని కాపాడతామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమానికి సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్ అధ్యక్షత వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ జాతిపితను హిందూ మతోన్మాది, ఆర్‌ఎస్ఎస్ కార్యకర్త నాథూరామ్ గాడ్సే తుపాకీతో కాల్చి చంపాడన్నారు. మతసామరస్య సాధన కోసం గాంధీజీ చేసిన కృషి, స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం కోసం ఆయన చేసిన పోరాటం జీర్ణించుకోలేకనే ఆర్ఎస్ఎస్ వారు ఈ దారుణానికి పాల్పడ్డారన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాలు ఆంజనేయులు, జి.కొండారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జి.శ్రీనివాసులు, బాలకోటయ్య, నాయకులు కెఎఫ్.బాబు, దామా శ్రీనివాసులు హుస్సేన్, తంబి శ్రీనివాసులు, మహేష్ పాల్గొన్నారు.

ఏసీబీకి చిక్కిన మలేరియా అధికారి

- రూ.1.40 లక్షలు తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు
- డిఎంఒ, ఏఎంఒపై కేసు నమోదు



ఏసీబీకి చిక్కిన శీనయ్య

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అవినీతి నిరోధక శాఖ వలలో మరో చేప చిక్కింది. సహాయ మలేరియా అధికారి రూ.1.40 లక్షలు తీసుకుంటూ ఏసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. జిల్లా మలేరియా అధికారి ఏ.జ్ఞానశ్రీ ఈ డబ్బులు తీసుకోవాలని కోరటంతో తాను తీసుకున్నట్లు సహాయ మలేరియా అధికారి శీనయ్య ఏసిబి అధికారులకు చెప్పాడు. ఏసిబి అధికారులు జిల్లా మలేరియా అధికారిని విచారించి బాధితుని నుంచి లంచం అడిగినట్లు నిర్ధారణ కావటంతో ఇద్దరిపై కేసు నమోదు చేశారు. మంగళవారం జిల్లా మలేరియా అధికారి, సహాయ మలేరియా అధికారిని నెల్లూరు ఏసిబి కోర్టులో ప్రవేశపెట్టనున్నారు. ఈ సందర్భంగా ఏసిబి డిఎస్‌పి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ దోర్నాలలో మల్టీపర్పస్ హెల్త్ వర్కర్‌గా పనిచేసిన ఇజ్రాయేల్ తనకు రావాల్సిన పిఆర్‌సి ఎరియర్స్ 16 లక్షలా 86 వేలా 103 రూపాయల బిల్లులు పెండింగ్ లో ఉండటంతో జిల్లా మలేరియా అధికారి జ్ఞానశ్రీని సంప్రదించారన్నారు. బిల్లు మంజూరు చేయాలంటే 25 శాతం లంచంగా ఇవ్వాలని డిఎంఒ డిమాండ్ చేశారన్నారు. లంచం ఇవ్వడం ఇష్టంలేని బాధితుడు ఇజ్రాయేల్ హైకోర్టును ఆశ్రయించి రిట్ పిటీషన్ వేశారన్నారు. రిట్ పిటీషన్‌లో 2015-2021 పిఆర్‌సి బకాయిలు చెల్లించాలని, పదోన్నతి కల్పించాలని కోరారన్నారు. పిఆర్‌సి బకాయిలు చెల్లించాలని ఆర్‌జెడికి హైకోర్టు మెమో జారీ చేసిందన్నారు. ఈ విషయమై ఆర్‌జెడి జిల్లా మలేరియా అధికారిని వివరణ కోరారన్నారు. అసంతృప్తి చెందిన జిల్లా మలేరియా అధికారి బిల్లులు మంజూరు చేస్తానని, అందులో తనకు ఇరవై శాతం రూ.4 లక్షలు చెక్ రూపంలో ఇవ్వాలని పట్టుపట్టిందన్నారు. ఈ నెల 16వ తేదీన ఇజ్రాయేల్ బ్యాంకు ఖాతాలో మొత్తం నగదు జమ అయిందన్నారు. అయితే ఈనెల 24వ తేదీ తాను అంత మొత్తం ఇవ్వలేనని ఇజ్రాయేల్ చెప్పటంతో రూ.1.40 లక్షలు చెల్లించేందుకు బేరం కుదిరిందన్నారు. లంచం ఇవ్వటం నచ్చని ఇజ్రాయేల్ ఏసీబీని ఆశ్రయించారన్నారు. ▶ 2లో

మైనింగ్ అధికారుల దాడులు

(మొదటిపేజీ తరువాయి)

పరిశ్రమలపై మైనింగ్ అధికారులు దాడులు చేస్తున్నారని సమాచారం అందుకున్న పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అక్కడకు చేరుకొని పక్క జిల్లాల అధికారులు ఇక్కడ తనిఖీలు నిర్వహించడానికి అనుమతులు ఏవని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ఏలూరి ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పలేక నీళ్లు నమిలారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఎందుకు దాడులు నిర్వహిస్తున్నారని, ప్రైవేటు వ్యక్తులను ఎందుకు తీసుకొచ్చారని అధికారులను ఎమ్మెల్యే ఏలూరి ప్రశ్నించారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే తనిఖీలు నిర్వహిస్తున్నారని, ఇలాంటి పరిణామాలు ఈ ప్రభుత్వానికి మంచిది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో మైనింగ్ ఎడి వెంట వచ్చిన ప్రైవేటు వ్యక్తులు ఎమ్మెల్యే ఏలూరిపై దాడికి యత్నించారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ఎమ్మెల్యే ఏలూరి అభిమానులు పెద్దఎత్తున అక్కడకు చేరుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మైనింగ్ అధికారుల వెంట ప్రైవేట్ వ్యక్తులు రావడం ఆ వాహనాల్లో కర్రలు, కారప్పొడి తీసుకురావడం వివాదానికి దారితీసింది. సమాచారం అందుకున్న సంతమాగులూరు సీఐ నరసింహారావు, మార్టూరు ఎస్ఐ ముసలం శ్రీనివాసరావు అనంత గ్రానైట్ ఫ్యాక్టరీకి చేరుకొని ఎమ్మెల్యేపై దాడి చేయడానికి ప్రయత్నించిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కి తరలించారు. తమ విధులకు కొంత మంది వ్యక్తులు ఆటంకం కలిగించారని మైనింగ్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు బాపట్ల డీఎస్పీ వెంకటేశులు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాలతో మైనింగ్ అధికారులు మార్టూరులోని టిడిపి నేతలకు చెందిన పలు గ్రానైట్ పరిశ్రమలతో పాటు తనిఖీలు చేపట్టడం జగన్ ప్రభుత్వ కక్ష సాధింపునకు నిదర్శనమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విమర్శించారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వ్యక్తి వద్ద వైసిపి ప్రభుత్వ పెద్దలతో దిగిన ఫొటోలు ఉండటం గమనార్హం.

ఏసీబీకి చిక్కిన మలేరియా అధికారి

(మొదటిపేజీ తరువాయి)

కేసు పూర్వాపరాలు పరిశీలించిన తరువాత మంగళవారం ఉదయం బాధితుడు సహాయ మలేరియా అధికారి శీనయ్యకు రూ.1.40 లక్షలు ఒంగోలు సూపర్ మార్కెట్ వద్ద ఇస్తుండగా మాటు వేసి పట్టుకొని పరీక్షలు నిర్వహించామన్నారు. అనంతరం తమ విచారణలో జిల్లా మలేరియా అధికారి బాధితుని నుంచి లంచం అడిగినట్లు రుజువైందన్నారు. దీంతో జిల్లా మలేరియా అధికారి ఏ.జ్ఞానశ్రీ, సహాయ మలేరియా అధికారి శీనయ్యపై కేసు నమోదు చేశామని, బుధవారం నెల్లూరు ఏసిబి కోర్టులో ప్రవేశపెడతామని ఏసిబి డిఎస్‌పి వెల్లడించారు. కార్యక్రమంలో ఏసిబి సిఐలు ఎన్ఎస్ఎస్ అపర్ణ, సిహెచ్ శేషు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా: హనిమిరెడ్డి

ప్రజాశక్తి-సంతమాగులూరు

ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటానని అద్దంకి నియోజకవర్గం వైసిపి ఇన్‌ఛార్జి పానెం హనిమిరెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని పుట్టావారిపాలెం అడ్డరోడ్డు సమీపంలో వైసిపి నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మండల కన్వీనర్ చింతా రామారావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్యం, పేదరిక నిర్మూలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలోనే సాధ్యమన్నారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన దానికన్నా అధికంగా పేదల పక్షాన నిలిచి సంక్షేమ ఫలాలు అందించారన్నారు. రానున్న ఎన్నికలలో పేదలకు పెత్తందారులకు జరుగుతున్న పోరులో ప్రతి ఒక్కరూ పేదల పక్షపాతి అయిన జగనన్నకు అండగా నిలవాలన్నారు. గ్రామాలలో నాయకుల మధ్య ఉన్న మనస్పర్థలను పక్కనపెట్టి అందరూ ఐక్యంగా ఉండి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బొల్లినేని రామకృష్ణ, సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ విప్పల ముసలారెడ్డి, ఓరుగంటి కోటిరెడ్డి, బండి వెంకటరెడ్డి, కారసాని కోటిరెడ్డి, బి శేషిరెడ్డి, చింతా శ్రీధర్, సింగరకొండ మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కోటా వెంకట శ్రీనివాసరావు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోండి

ప్రజాశక్తి-వేటపాలెం

పంచాయతీ కార్యదర్శి బాలిక సురేంద్ర ఏకపక్షంగా పారిశుద్ధ్య కార్మికులను విధుల నుంచి తొలగించాలని తక్షణం వారిని విధుల్లోకి తీసుకోవాలని రామన్నపేట సర్పంచి కందేటి రమణ చీరల వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్‌బాబు దృష్టికి తీసుకువచ్చారు. మంగళవారం చల్లారెడ్డిపాలెం పంచాయతీ సచివాలయాల ప్రారంభోత్సవ కార్యక్రమాల సందర్భంగా నిర్వహించిన సభలో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ఆమె వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు మాట్లాడుతూ 8 నెలలుగా తమకు ఎలాంటి జీతభత్యాలు చెల్లించకుండానే మా చేత పనులు చేయించుకుంటూ తమకు అడ్వాన్స్ చెల్లించామని చెప్పటం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు సిఐటియు నాయకులు మచ్చ అయ్యప్పరెడ్డి, బ్రహ్మయ్య, రమణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటేష్‌బాబుకు తోడ్పాటునందించండి

ప్రజాశక్తి-వేటపాలెం



మాట్లాడుతున్న కరణం బలరామకృష్ణమూర్తి

రానున్న ఎన్నికలలో కరణం వెంకటేష్ బాబుని మంచి రాజకీయ నాయకుడిగా గుర్తించి తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి కోరారు. మంగళవారం మండల పరిధిలోని చల్లారెడ్డిపాలెం పంచాయతీలో నూతనంగా నిర్మించిన సచివాలయాలు 1,2 రైతు భరోసా కేంద్రాలను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ తండ్రిగా తన విలువలు అందిపుచ్చుకున్న వెంకటేష్ బాబును మంచి రాజకీయ నాయకుడిగా గుర్తించి తోడ్పాటు అందించాలని కోరారు. చల్లారెడ్డిపాలెం పంచాయతీ పరిధిలో మొత్తం 5 కోట్ల 60 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేసినట్లు వివరించారు. గత ఎన్నికలలో తనకు వచ్చిన 21 వేల మెజార్టీ గురించి ప్రజలకు తెలిపారు. వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ బాబు మాట్లాడుతూ భవిష్యత్తులో అబివృద్ధి పనులకు సహకరించి ఇదేవిధంగా తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు అశోక్ వర్ధన్, ఎంపీడీవో నేతాజీ, ఏవో కాశీ విశ్వనాథ్, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, పార్టీ అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, సర్పంచ్ కందేటి రమణ, ఆర్‌బికే చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, జెసిఎస్ మండల ఇన్‌ఛార్జి లేళ్ల శ్రీధర్, గవిని వెంకట్రావు, ఆతిన వెంకట్రావు, పులి సోమయ్య, బొంతగొర్ల కోటేశ్వరరావు, గడ్డం పోలేసు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కట్టా గంగయ్య, అందే కృష్ణ, జంగిలి రామారావు, ఆవుల అశోక్, సీతామహాలక్ష్మి పృథ్వీ చంద్రమోహన్, సాదు రాఘవ, జిడుగు మస్తాన్, షేక్ ఖాదర్, పిన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, కంచి సాంబిరెడ్డి, వేటగిరి సంజీవరావు, విజయ్, కర్ర వెంకటేశ్వర్లు, కే బుజ్జమ్మ, తులసి మారుబోయిన పాపారావు, గవిని మురళి, పులి హరికృష్ణ, జయరాం, శ్రీరామ్ మూర్తి, బుద్ధి రవి, లక్ష్మయ్య, తిరుపతయ్య, జయరాములు, కష్ణారావు, నాగయ్య, ఎర్రకోటయ్య, తులసిరాం పాల్గొన్నారు.

పశువులు, పక్షులు కూడా స్వేచ్ఛగా జీవించాలి

ప్రజాశక్తి-సంతనూతలపాడు



విజేతలకు బహుమతులిస్తున్న డాక్టర్ బేబీరాణి

మానవుల లాగే పశువులు, పక్షులు కూడా స్వేచ్ఛగా జీవించేందుకు మనందరం కృషి చేయాలని పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ కే బేబీరాణి అన్నారు. పశు సంక్షేమ పక్షోత్సవాలలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు పశువుల సంరక్షణ జంతుహింస నిరోధకం వన్యప్రాణుల సంరక్షణ తదితర అంశాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ బేబీరాణి మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు, రాత పరీక్షలు నిర్వహించి విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ సి వెంకటరెడ్డి, పాఠశాల హెచ్ఎం పి రామారావు, ఇన్‌ఛార్జి హెచ్ఎం ఎన్ ఉమామహేశ్వరి, పీఈటీలు కే మల్లికారాణి, బి శ్రీనివాసరెడ్డి, సోషల్ ఉపాధ్యాయుడు డి రామాచారి, స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ బి ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేదోడుగా ఉండే నాయకుడు జగన్

ప్రజాశక్తి-ముండ్లమూరు

ముఖ్యమంత్రి జగన్ పేద ప్రజల కోసం పనిచేసే నాయకుడని వైసిపి దర్శి ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. ముండ్లమూరు ప్రభుత్వ హైస్కూల్‌లో వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరైన బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని, బూచేపల్లి వెంకాయమ్మని ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మహిళలను ఉద్దేశించి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో మహిళలను గౌరవించే వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. పేద ప్రజలు బాగుండాలని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ మీ అందరి ఆశీస్సులు మీ తమ్ముడు బూచేపల్లి శివపై చూపించి గెలిపించాలని కోరారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించిన వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. అనంతరం రూ.7,02,30,000 విలువచేసే చెక్కులను మహిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి, జెడ్పిటిసి రత్నరాజు, మాజీ కన్వీనర్ సూది దేవర అంజయ్య, వైస్ ఎంపీపీలో బంక నాగిరెడ్డి, వేముల జానకి రామయ్య, నాయకులు చింతా శ్రీనివాసులు రెడ్డి, కాపా రమణారెడ్డి, మేడగం రమణారెడ్డి, మేకల వెంకటేశ్వర్ల రెడ్డి, పాలడుగు చిరంజీవి, బెజ్జం కృష్ణారెడ్డి, జనమాల పిచ్చయ్య, నిడమానూరు చెంచయ్య, జమ్ముల గురవయ్య, గుణపాటి వెంకటేశ్వర్లరెడ్డి, అన్నపురెడ్డి భిక్షాలరెడ్డి, ఇనుముల శ్రీనివాసులురెడ్డి, మేదరమెట్ల కోదండరామయ్య, ఇరుగుల కొండారెడ్డి, అబ్బాని అంజిరెడ్డి, ఎంపీడీవో హనుమంతరావు, ఇఒఆర్‌డి శ్రీదేవి, జూనియర్ అసిస్టెంట్ కరుణాకర్, మహిళలు పాల్గొన్నారు.

'నో' చెప్పిన బాలినేని!

(మొదటిపేజీ తరువాయి)

అధిష్టానంపై యుద్ధమే చేస్తున్నారు. ఇందుకోసం ఆయన తీవ్రంగానే ప్రయత్నాలు చేస్తున్నారు. మంగళవారం నాటి భేటీలో మాగుంటకు ఎంపీ టిక్కెట్టు ఇవ్వలేమని చెప్పడంతో పాటు చెవిరెడ్డి భాస్కరరెడ్డి రీజినల్ కోఆర్డినేటర్‌గా పెట్టాలనే నిర్ణయాన్ని బాలినేనికి వివరించారు. తర్వాత పార్లమెంటు టిక్కెట్టు ఇచ్చే యోచనలో అధిష్టానం ఉన్నట్లు నేతలు వివరించారు. దీనిపై బాలినేని భగ్గుమంటున్నారు. ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబోమని స్పష్టం చేశారు. మాగుంటకే ఒంగోలు పార్లమెంటు సీటు ఇవ్వాలని పట్టుబడుతున్నారు. ఈ విషయంలో సిఎం జగన్‌ను కలిసేందుకు కూడా బాలినేని సుముఖంగా లేరు. అయితే సిఎం జగన్ నిర్ణయంగా సజ్జల, విజయసాయిరెడ్డిలు ఈ భేటీలో బాలినేనికి వివరించారు. అయినా బాలినేని తీవ్రంగా వ్యతిరేకించారు. తన నిర్ణయానికి విరుద్ధంగా అధిష్టానం తుది నిర్ణయం ఏమైనా తీసుకుంటే ఒంగోలులో పేదలకు పట్టాలు ఇచ్చి దండం పెడతానని బాలినేని అంటున్నారు. అంటే ఆయన వైసిపి నుంచి పోటీ చేయడానికి కూడా వెనుకాడే ఆలోచనలో ఉన్నారు. దీనిని బట్టి అధిష్టానం నిర్ణయాలపై బాలినేని ఏ స్థాయిలో విభేదిస్తున్నారో తెలుస్తోంది. ఒంగోలు నగరంలో ఇళ్ల స్థలాలకు నిధులు ఇవ్వడంతో ఆయన ఒంగోలుకు వచ్చారు. రెండు, మూడు రోజులు ఇక్కడ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎంపీ మాగుంటతోనూ భేటీ అయ్యారు. ఈ భేటీ రాజకీయవర్గాల్లోనూ వాడివేడి చర్చకు దారితీసింది. ఎంపీ టిక్కెట్టు కోసం చివరివరకూ ప్రయత్నాలు చేస్తామని మాగుంటకు బాలినేని ఈ భేటీలో హామీ ఇచ్చారు. సోమవారం విజయవాడ వెళ్లారు. సిఎంఒకు వెళ్లారు. మంగళవారం నాడు పార్టీ నేతలు సజ్జల, విజయసాయిరెడ్డితో జిల్లాలో టిక్కెట్ల ఎంపిక, ఇతర విషయాలపై సమావేశమయ్యారు. సిఎం జగన్ నిర్ణయాన్ని ఆయనకు వివరించారు. ఆయన ఒక్కసారిగా వ్యతిరేకించడంతో పరిస్థితి మారిపోయింది. దీంతో పార్టీ నేతలు కూడా అయోమయంలోనే పడ్డారు. సజ్జల, విజయసాయిరెడ్డిలు తర్వాత సిఎంను కలిసి బాలినేని అభిప్రాయాన్ని వివరించినట్లు సమాచారం. అయితే చెవిరెడ్డికి పార్టీలో కీలక పదవి ఇవ్వడంపై సిఎం జగన్ ఏ నిర్ణయం తీసుకుంటారనేదీ చూడాలి. బాలినేని అభిప్రాయానికి ప్రాధాన్యత ఇస్తారా? లేక ఆయన ముందుగా నిర్ణయించినట్లుగా తుది నిర్ణయం తీసుకుంటారా? అనేదీ చూడాలి. ఎంపీ అభ్యర్థిపైనే పీటముడి వీడలేదు. ఇక్కడే అంతా అయోమయం నడుస్తోంది. అధిష్టానం ఆలోచనకూ, బాలినేని ఆలోచనకూ పొంతన కుదరడం లేదు. ఒంగోలు కేంద్రంగానే వైసిపిలో గందరగోళం నడుస్తూనే ఉంది. రెండు రోజులు సజావుగా ఉంటే వెంటనే ఏదో ఒక సమస్యతో గందరగోళం కనిపిస్తోంది. అందుకు అధిష్టానం నిర్ణయాలే కారణాలుగా కనిపిస్తున్నాయి. ఏదేమైనా ఎన్నికలకు అవసరమైన పరిస్థితులు ఇప్పటికీ కొలిక్కివచ్చేలా కనిపించడం లేదు. ఇక గిద్దలూరు, మార్కాపురం అసెంబ్లీ అభ్యర్థులపైనా నిర్ణయం తీసుకోలేదు. ఇప్పుడు రీజినల్ కోఆర్డినేటర్‌గా విజయసాయిరెడ్డిని తప్పించి చెవిరెడ్డికి అప్పగించాలనే ఆలోచనలపైనే పార్టీలోనే పలు రకాల చర్చ సాగుతోంది. చెవిరెడ్డికి ఈ స్థాయి పదవి ఏమిటనే చర్చ కూడా పార్టీనేతల మధ్య నడుస్తోంది. ఎందుకంటే ఇప్పటివరకూ ఈ పదవికి సీనియర్ నేతలే ఉన్నారు. మొదట బాలినేని శ్రీనివాసరెడ్డి ఉన్నారు. ఆయన రాజీనామా చేశాక విజయసాయిరెడ్డిని పెట్టారు. ఇప్పుడు మళ్లీ మార్పు ఎందుకనే చర్చ సాగుతోంది. ఇప్పటికిప్పుడు ఎంపీ అభ్యర్థిగా ప్రకటిస్తే బాలినేని వ్యతిరేకించడంతో పాటు ఇతర సమస్యలు వస్తాయనే ఆలోచనలో అధిష్టానం ఉంది. అందుకే ముందు పార్టీ పదవి ఇచ్చి తర్వాత ఎంపీగా పోటీ చేసే అవకాశం ఇవ్వాలనే ఆలోచన చేసినట్లు తెలుస్తోంది. బాలినేని పదేపదే మాగుంట పేరును తెరపైకి తెచ్చినా పార్టీ పెద్దలు ఏమాత్రం పరిగణలోకి తీసుకోలేదు. ఇదే బాలినేని అసహనానికి ప్రధాన కారణం. తుది నిర్ణయాలు ఎలా ఉంటాయో చూడాలి. ఈ పరిణామాలు ఒంగోలు నగరంతో పాటు జిల్లాలోనూ ఉత్కంఠ చర్చకు దారితీస్తున్నాయి.

'అడవి' కార్యదర్శి దుర్గా ప్రసాద్ మృతి


దుర్గా ప్రసాద్ (ఫైల్)

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల మండలం అడవి గ్రామ పంచాయతీ కార్య దర్శి గుండవరపు రాజా దుర్గా ప్రసాద్(53) గుండె పోటుతో సోమ వారం రాత్రి మర ణించారు. పొన్నూరు పట్టణంలో నివాసం ఉంటున్న దుర్గాప్రసాద్ హఠాన్మరణం పట్ల బాపట్ల, పొన్నూరుకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు సంతాపం తెలిపారు. మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి, ఆర్డీవో గంధం రవీందర్, ఎండిఓ శరత్‌బాబు, బాపట్ల మండలం గ్రామ పంచాయతీ కార్యదర్శులు దుర్గాప్రసాద్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

కూలిన కల్వర్టు గోడ

రాకపోకలకు అంతరాయం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

సంతనూతలపాడు-మైనంపాడు గ్రామాల మధ్యనున్న గుళ్లవాగు పైనున్న కల్వర్టు గోడ కూలి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గత నాలుగైదు సంవత్సరాల కిందటనే ఆ కల్వర్టు శిథిలావస్థకు చేరింది. అధికారులు ప్రజాప్రతి నిధులు అప్పటినుంచి తాత్కాలిక మరమ్మతులు చేపడు తున్నారు. దీనివల్ల అసలుకే మోసం జరిగింది. సోమవారం ఆ కల్వర్టు మీదుగా కట్టెల లోడుతో ఉన్న ట్రాక్టర్ వెళ్లడంతో కల్వర్టుకు మైనంపాడు వైపునున్న గోడ పూర్తిగా కూలిపోయింది. దీంతో మైనంపాడు- సంత నూతలపాడు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ఈ కల్వర్టు మీదుగా నియోజకవర్గం కేంద్రం సంతనూతల పాడుకు ఏడెనిమిది గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుం టారు. మైనంపాడు చలప్పాలెం రుద్రవరం లక్ష్మీపురం గురవారెడ్డి పాలెం తదితర గ్రామాల ప్రజలు ఈ మార్గం ద్వారానే నియోజకవర్గ కేంద్రమైన సంతనూతలపాడుకు ప్రయాణం చేస్తుంటారు. గత నాలుగైదు ఏళ్లుగా శిథిలావస్థకు చేరిన కల్వర్టుకు తాత్కాలిక మ రమ్మతులు నిర్వహించి అధికారులు అధికార పార్టీ నాయకులు


కూలిన కల్వర్టు గోడ

చేతులు దులుపుకుంటున్నారు. శాశ్వత ప్రాతిపదికన నూతన కల్వర్టు నిర్మించినట్లయితే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది.

కొత్త కల్వర్టు నిర్మించి తారు రోడ్డు వేయాలి: సిపిఎం

గుళ్లవాగుపై శిథిలావస్థలో ఉన్న కల్వర్టు స్థానంలో నూతనంగా కల్వర్టును నిర్మించాలని, సంతనూతపాడు మైనంపాడు గ్రామాల మధ్యన తారు రోడ్డు వేయాలని సిపిఎం నాయకులు కిలారి పెద్దబ్బాయి డిమాండ్ చేశారు. గతంలో ఉన్న తారు రోడ్డు గుంటలు ఏర్పడి శిథిలావస్థకు చేరడంతో ఈ మధ్యనే తారు రోడ్డు స్థానంలో గ్రావెల్ రోడ్డు వేశారన్నారు. నిత్యం వందలాది వాహనాల రాకపోకల వల్ల గ్రావెల్ లేచిపోయి కంకర రాళ్లు బయటపడటంతో ప్రయాణం చాలా ఇబ్బందికరంగా మారిందని అన్నారు. రానున్నది ఎన్నికల సమయం. దాన్ని దృష్టిలో పెట్టుకొని అధికార పార్టీ అభ్యర్థి కల్వర్టును నిర్మించి తారు రోడ్డు వేయాలన్నారు. లేకపోతే అధికార పార్టీ అభ్యర్థిని గ్రామంలోకి అడుగుపెట్టనీయమని సిపిఎం నాయకులు కిలారి పెద్దబ్బాయి, కరిచేటి హనుమంతరావు, గుండవరపు సుబ్బారావు, షేక్ నాయబ్, అద్దంకి భగత్ సింగ్ హెచ్చరించారు.

వాసవీనగర్‌లో చోరీ

ప్రజాశక్తి-అద్దంకి

పట్టణంలోని వాసవీనగర్‌లో నివాసముండే శివ నాగ రమేష్ తన కుటుంబ సభ్యులతో శుక్రవారం బయలుదేరి ఒడిశాలోని జగన్నాథ స్వామి వారి దర్శనానికి వెళ్లారు. మంగళవారం ఉదయం ఇంటికి చేరుకున్న అనంతరం ఇంటి తలుపులు పగలగొట్టి ఇంటిలోని బస్తులు చిందరవందరగా పడి ఉండడం చూసి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ వెంకటేశ్వర్లు ఘటనా స్థలానికి చేరుకొని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. బాధితులు ఇంటిలోని 20 సవర్ల బంగారంతో పాటు రూ. 1,70,000 నగదు కూడా పోయినట్లు గుర్తించి పోలీసులకు తెలియజేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



రెండు పూరిళ్లు దగ్ధం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని సూరేపల్లి గ్రామంలో మంగళవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా రెండు పూరి గృహాలు దగ్ధమయ్యాయి. ఈ గృహాలు గ్రామానికి చెందిన కొమరగిరి కోటేశ్వరరావు, కొమరగిరి శివయ్యలకు చెందినవి. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఒక్కసారిగా విద్యుత్ సరఫరా రావటంతో వైర్లు నుంచి మంటలు చెలరేగి గృహాలపై పడి కాలిపోయినట్లు బాధితులు తెలిపారు. భట్టిప్రోలు విద్యుత్తు కేంద్రంలో నూతన ట్రాన్స్‌ఫార్మర్లు బిగిస్తున్న నేపథ్యంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ముందుగానే ప్రకటించారు. అయితే మధ్యాహ్నం మూడు గంటల సమయంలో సరఫరా పరిశీలన భాగంగా విద్యుత్ రావటంతో ఈ ఘటన జరిగి ఉండవచ్చునని గ్రామస్తులు అంటున్నారు. కాగా ఈ సంఘటనలో బాధితులు ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయలు చొప్పున నష్టం వాటిల్లినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ మోర్ల విజయలక్ష్మి సత్యనారాయణ, ఎంపీటీసీ రావురాజేశ్వరి, వీఆర్వో సురేష్, కార్యదర్శి అనురాధ సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించారు. జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని వారు భరోసా ఇచ్చారు. బాధితులు సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలారని, వీరికి తగిన న్యాయం జరిగే విధంగా చూస్తామని తహశీల్దారు దూళిపూడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.

కమిషనర్‌గా రామచంద్రారెడ్డి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-బాపట్ల


రామచంద్రారెడ్డి

బాపట్ల పురపాలక సంఘం నూతన కమిషనరుగా కె రామచంద్రారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. చీరాల మున్సిపల్ కమిషనరుగా పనిచేస్తున్న ఆయన బదిలీపై బాపట్ల కమిషనరుగా వచ్చారు. ఇక్కడ కమిషనర్‌గా ఉన్న ఏ భానుప్రతాప్ బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ కమిటీ వైస్ చైర్మన్‌గా బదిలీపై వెళ్లారు. బాధ్యతలు చేపట్టిన కమిషనర్ రామచంద్రారెడ్డిని పలువురు మునిసిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్థిక భరోసా కల్పించేందుకే 'ఆసరా'

ప్రజాశక్తి-రేపల్లె

మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఆసరా పథకాన్ని అమలు చేస్తున్నట్లు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు చెప్పారు. పట్టణంలోని శ్రీ సీతారామయోగిని కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ ఆసరా పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మోపిదేవి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ఆశయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లారని చెప్పారు. ఆసరా పథకం కింద మండలంలో మహిళలకు సుమారు 5 కోట్ల రూపాయలు ఖర్చు చేశారని తెలిపారు. పట్టణంలో వైఎస్ఆర్ ఆసరా పథకం నాలుగో విడత కార్యక్రమం వారోత్సవాల సందర్భంగా అర్హులైన 304 స్వయం సహాయక సంఘ సభ్యులకు రూ.5,51,68,923 కోట్ల చెక్కును అందజేశారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని మహిళలకు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గణేష్, పట్టణ అధ్యక్షుడు గడ్డం రాధాకృష్ణమూర్తి, వైసిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

సెర్ప్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

ప్రజాశక్తి-బాపట్ల

ఇరవై మూడేళ్లుగా అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ప్రధాన పాత్ర పోషిస్తూ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేస్తానని పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతూ సెర్ప్ సిబ్బంది చేపట్టిన సమ్మె మం గళవారం బాపట్లలో ఎనిమిదో రోజుకు చేరింది. బాపట్ల పట్టణంలో క్రీడా ప్రాంగణం ఎదురు సమ్మె శిబిరం నుంచి జేఏసీ నాయకులు టి రాజారావు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చి ఐదేళ్లు గడుస్తోంది. ఇప్పటి వరకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేకపోవడంతో విధిలేని పరిస్థితులలో సమ్మెకు దిగాల్సి వచ్చిందని అన్నారు. నిరాహార దీక్షలో కూర్చున్న వారిలో కె గాంధీ, కె శివకోటేశ్వరరావు, జి శ్రీమన్నారాయణ, టి శ్రీనివాసరావు, టి శ్రీధర్ ఉన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఉద్యోగుల సమ్మెకు సిఐటియు జిల్లా కార్యదర్శి మజుందార్, సిఐటియు నాయకులు శరత్ మ ద్దతు తెలిపారు. కార్యక్రమంలో జేఏసి నాయకులు తూమాటి రాజారావు, చాట్ల సాల్మన్, కాకి రవికుమార్, కె వెంకటస్వామి, వందనం పాల్గొన్నారు.

అక్రమ మద్యం పట్టివేత

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలోని గ్రామపంచాయతీలో ఉన్న రామిరెడ్డిపాలెం గ్రామంలో మంగళవారం రాత్రి, అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద ఉన్న 248 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఎంవి శివకుమార్ తెలిపారు.

రైతులకు నష్టపరిహారం అందించాలి: సిపిఎం

ప్రజాశక్తి-భట్టిప్రోలు


మాట్లాడుతున్న గంగయ్య

గుంటూరు జిల్లా దుగ్గిరాల పసుపు మార్కెట్ యార్డ్ సమీపంలో గల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీలో ఈ నెల 19న జరిగిన అగ్ని ప్రమాదంలో పసుపు పూర్తిగా దగ్ధమై రైతులు నష్టపోయిన దృష్ట్యా ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ కోల్డ్ స్టోరేజ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో వేమూరు నియోజకవర్గంలోని భట్టిప్రోలు, కొల్లూరు మండలాల నుంచి సుమారు పదివేల క్వింటాలకు పైగా పసుపు కాలిపోయినట్లు ఆయన పేర్కొన్నారు. దీని కారణంగా రైతులు కోట్లాది రూపాయలు నష్టపోయారని, గిట్టుబాటు ధర కోసం దాచుకున్న పసుపు ప్రస్తుతం ధర పెరగడంతో అమ్ముకుందామనుకుంటున్న తరుణంలో ఇలాంటి అగ్నిప్రమాదం జరగటం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం ఇన్సూరెన్స్‌తో సంబంధం లేకుండా తక్షణమే రైతులను రాష్ట్ర పరిహారం అందించే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న ధర ప్రకారం ప్రభుత్వం కొనుగోలు చేయనప్పటికీ అలవెన్స్ రూపంలో రైతుకు అందజేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి కృష్ణమోహన్, పార్టీ మండల నాయకులు ఎం సత్యనారాయణ, జి నాగరాజు, రైతు సంఘం నాయకులు వేములపల్లి వెంకటరామయ్య, కె రామస్వామి, చేనేత నాయకులు దీపాల సత్యనారాయణ, టైరు బండ్ల అసోసియేషన్ అధ్యక్షులు బసవకోట్లు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి మనోజ్ తదితరులు ఉన్నారు.

బంగారు ఆభరణాల బ్యాగ్ అప్పగింత

ప్రజాశక్తి-అద్దంకి

ప్రసిద్ధ పుణ్య క్షేత్రం సింగరకొండలోని ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తురాలి సంబంధించి పర్సు దొంగతనానికి గురైంది. ఆ పర్సులో బంగారు ఆభరణాలు, నగదు ఉన్నట్లు బాధితురాలు మంగళవారం అద్దంకి పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సిఐ పి కృష్ణయ్యను కలిసి ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు సిఐ కేసు నమోదు చేసి ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. సిఐ వెల్లడించిన వివరాల మేరకు పలనాడు జిల్లా నాదెండ్ల మండలం గురిజవోలు గ్రామానికి చెందిన జాజుల అంజమ్మ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింగరకొండలోని ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చారు. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ప్రసాదాలు తీసుకునేందుకు పర్సు కోసం చూడగా కనిపించలేదు. ప్రసాదాల కౌంటర్ వద్ద తన పర్సుని పోగొట్టుకున్నట్లు గుర్తించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. దొంగిలించబడిన పర్సును పట్టుకొని ఆ పర్సులోని 24 వేల రూపాయల నగదు, 4 సవర్ల బంగారు ఆభరణాలను స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాధితురాలికి అప్పగించారు.

18న బాపట్ల అంజుమన్ కమిటీ ఎన్నికలు

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల అంజుమన్-ఎ-ఇస్లామియా నూతన కమిటీ ఎన్నిక ఫిబ్రవరి 18న నిర్వహిస్తున్నట్లు కమిటీ ఎన్నికల అధికారి వి సత్యనారాయణ మంగళవారం విలేకరులకు తెలిపారు. ఫిబ్రవరి 3 నుంచి 5 మధ్యాహ్నం రెండు గంటల వరకు నామినేషన్ల దాఖలు ప్రక్రియ ఉంటుందన్నారు. ఐదో తేదీ సాయంత్రం 5 గంటల నుంచి ఆరో తేదీ సాయంత్రం వరకు నామినేషన్ల పరిశీలన. ఏడో తేదీ నాలుగు గంటల వరకు అభ్యర్థుల నామినేషన్ ఉపసంహరణ, సాయంత్రం 6 గంటలకు ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటన. 8న అభ్యర్థులకు ఎన్నికల గుర్తులు లాటరీ పద్ధతి ద్వారా కేటాయిస్తారు. బాపట్ల పట్టణంలో కూరగాయల మార్కెట్ వద్ద ముస్లిం షాదీఖానాలో ఫిబ్రవరి 18న ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. 18న ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభిస్తారు. అదే రోజు ఎన్నికైన అభ్యర్థుల పేర్లు ప్రకటిస్తారని సత్యనారాయణ తెలిపారు.

గ్యాస్ లీక్ అయ్యి బిల్డింగ్ దగ్ధం

రూ.5 లక్షల ఆస్తి నష్టం

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలోని వెల్లలచెరువు గ్రామంలో మంగళవారం ఉదయం గ్రామానికి చెందిన నన్నెం రాజారావుకు చెందిన బిల్డింగులో వంట వండుతుండగా గ్యాస్ లీక్ అయి ఇంటి మొత్తం మంటలు వ్యాపించడంతో, ఇంటిలో ఉన్న బీరువా, టీవీ, మిక్సీ గ్రైండర్, కూలర్, డబల్ కాట్ మంచం, సెల్ ఫోన్లు, నగలు, 50 వేల రూపాయలు నగదు మొత్తం కాలిపోయి బూడిద అయ్యాయి. రాజారావు కుటుంబం కట్టుబట్టలతో మిగిలారు. దీంతో ఐదు లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు రాజారావు తెలిపారు.

బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి-నిజాంపట్నం

నాటు సారా తయారీకి ఉపయోగించే బెల్లపు ఊటను ధ్వంసం చేశామని నగరం సెబ్ సీఐ ఆర్‌యువిఎస్ ప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నగరం సెబ్ స్టేషన్ పరిధిలోని నిజాంపట్నం మండలంలోని దిండి అడవుల గ్రామం సమీపంలోని రొయ్యల హేచరీస్‌కి దగ్గరలోని మడ అడవుల ప్రాంతంలో దాడులు నిర్వహించి సుమారు 500 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామని చెప్పారు. దాడిలో సెబ్ ఎస్ఐ ఎ శేషమ్మ, సెబ్ సిబ్బంది శివకృష్ణ, సుందరయ్య పాల్గొన్నారు.

8న బాపట్లలో షర్మిల రోడ్ షో

ప్రజాశక్తి-బాపట్ల

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైఎస్ షర్మిల ఫిబ్రవరి 8న బాపట్లలో జరిగే రోడ్‌షోలో పాల్గొంటారని జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడు పఠాన్ రాజేష్ మంగళవారం విలేకరుకు తెలిపారు. బాపట్ల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు, బాపట్ల పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి జెడి శీలం ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 8న బాపట్లలో జరిగే రోడ్‌షోకు షర్మిల విచ్చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్‌షో కార్యక్రమం విజయవంతం చేయాలని రాజేష్ కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పల్లపట్ల శంకర్ రెడ్డి, రోశయ్య, పోలిరెడ్డి, గాంధీ, దండు రేణుక, అమానుల్లా బేగ్, నాయబ్ రసూల్, ముజుబుర్రెహ్మాన్, షేక్ బుజ్జి, రవిరాజు, సురేందర్, ధోనిపూడి రవి, శీలం సాగర్ పాల్గొన్నారు.

వైసీపీ నాయకుడికి నివాళి

ప్రజాశక్తి-చుండూరు

చుండూరు మండలం ఆలపాడు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు విప్పర్ల రాజేంద్రప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా మంగళవారం జరిగిన సంస్మరణ సభలో వైసిపి వేమూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే ఇదే మండలం కేవన్ పల్లిలో నూతనంగా నిర్మించిన చర్చి ప్రతిష్ట మహోత్సవంలో అశోక్‌బాబు పాల్గొన్నారు. అలాగే కారుమూరివారిపాలెం గ్రామంలో అశోక్‌బాబు పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సర్పంచ్ తాడిచెట్టి శ్రీనివాసరావు, సోషల్ మీడియా ప్రతినిధి తాడిచెట్టి రామస్వామి తదితరులు ఆయన వెంట ఉన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి పూర్వ విద్యార్థుల చేయూత

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మరణించిన సహోద్యోగి కుటుంబానికి తోటి బ్యాచ్ పోలీసులు అండగా నిలవడం అభినందనీయమని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. నిజాంపట్నం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన 2009 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్ మోపిదేవి చలపతిరావు జూన్ 23న లివర్ సమస్యతో మరణించాడు. అతడి కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 2009 బ్యాచ్‌కు చెందిన తోటి సిబ్బంది అందరూ కలిసి రూ.2,44,000 నగదును జమ చేశారు. ఆ మొత్తాన్ని మంగళవారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఎస్పీ చేతుల మీదుగా చలపతిరావు భార్య శ్రావణికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ వారి కుటుంబం యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారికి ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని బెనిఫిట్స్‌ను త్వరితగతిన వచ్చేలా చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. పోలీసు శాఖ వారికి అండగా నిలుస్తుందని, ఏదైనా సమస్య ఉన్న నేరుగా తనను కలవవచ్చని ఎస్పీ తెలిపారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ చనిపోయిన పోలీసు సిబ్బంది కుటుంబాల సంక్షేమానికి అన్ని చర్యలు తీసుకొని వారికి అన్ని విధాలా అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో 2009 బ్యాచ్‌కి చెందిన కానిస్టేబుల్స్ సాయికుమార్, శివ శంకర్, నరేష్, జానకి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా, అక్రమ మద్యం కట్టడి చేయాలి: ఎస్పి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

నాటుసారా, అక్రమ మద్యం కట్టడికి అనుమానిత ప్రాంతాలలో నిరంతర దాడులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సెబ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయ సమావేశ హాలులో సెబ్ అధికారులతో నాటుసారా, అక్రమ మద్యం, అక్రమ ఇసుక, ఇతర అంశాలపై ఎస్పీ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలంటే ముందు అక్రమ మద్యం, నాటుసారాను కట్టడి చేయాలని అన్నారు. జిల్లాలో నగరం, బాపట్ల, చీరాల సెబ్ స్టేషన్‌ల పరిధిలోని కొన్ని ప్రాంతాలలో నాటుసారా అక్రమ తయారీ జరిగే అవకాశం ఉందన్నారు. ఆ ప్రాంతాలలో వరుస దాడులు నిర్వహించి కట్టడి చేయాలన్నారు. ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేసి వాహనాలను సీజ్ చేయాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ పి మహేష్, జి నరసింహారావు, జిల్లాలోని సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీకి ఘన నివాళి

ప్రజాశక్తి-పంగులూరు

జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం పంగులూరులోని రోటరీ భవనం దగ్గర జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి రోటరీ క్లబ్ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీ చూపిన శాంతి, అహింసామార్గంలో పయనిస్తామని ఈ సందర్భంగా విగ్రహం ముందు ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ చిలుకూరి వీరరాఘవయ్య మాట్లాడుతూ, గాంధీ చూపిన మార్గంలో ప్రజలంతా నడవాలని, శాంతి సమాధానాలు కలిగి తోటి వారికి సాయపడే విధంగా పనిచేయాలని అన్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న పరిస్థితుల్లో మహాత్మాగాంధీ సూచించిన శాంతి సందేశం దేశానికి ఎంతో అవసరం అని అన్నారు. రోటరీ క్లబ్ ట్రెజరర్ గుర్రం ఆంజనేయులు మాట్లాడుతూ దేశంలో అవినీతి, అశాంతి ఎక్కువయ్యాయని, దేశాన్ని మంచిమార్గంలో నడిపేందుకు యువత ముందుకు రావాలని అన్నారు. అనంతరం గాంధీ విగ్రహం ముందు ప్రమాణం చేశారు. అంతకుముందు పంగులూరు గ్రామ



మహాత్మాగాంధీకి నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ పంగులూరు సెక్రటరీ షేక్ కాలేషావలి, సభ్యులు జాగర్లమూడి సుబ్బారావు (జె.కే.సి), పోలిశెట్టి సీతారామయ్య, క్లబ్ మాజీ అధ్యక్షులు ఏనికపాటి శ్రీనివాస రావు, గుడిపూడి రామారావు, మూలవీసాల ఉమా మహేశ్వరరావు (ఉమ్మయ్య), ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అద్దంకి: జాతిపిత మహాత్మాగాంధీజీ వర్ధంతి సందర్భంగా అద్దంకి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ సెంటర్లో జాతిపితకు ఘనంగా మంగళవారం నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడు కూరపాటి రామకోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైస్ చైర్మన్ దేశ్‌పద్మేష్, స్థానిక వార్డు కౌన్సిలర్ కొణిజేటి విజయలక్ష్మి మాధవరావు, 12వ వార్డు ఇన్‌ఛార్జి వుడతు సురేష్, స్థానిక ఆర్యవైశ్య పెద్దలు కనమర్లపూడి శ్రీనివాసరావు, మామిడి వెంకటేశ్వర్లు, నల్లమల్లి సుబ్రహ్మణ్యం, మేడా వెంకటేశ్వర్లు, మిరియాల శ్రీనివాసరావు, అత్తలూరి శ్రీనివాసరావు, మిత్తింటి సాయినాథ్, చామర్తి కుమారు, స్థానిక కౌన్సిలర్లు జబ్బారు, గుంజి కోటేశ్వరరావు, వైకుంఠ రవితేజ, గోశాల దుర్గాప్రసన్న (బన్ను), స్థానిక ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు: జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు పూలమాలవేసిన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డివి లలితకుమారి, జడ్పిటిసి టి ఉదయ్ భాస్కరి, మండల తహశీల్దారు దూలపూడి వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ఏ శ్రీదేవి, పిఆర్ ఏఈ రామచంద్రరావు, నాయకులు మల్లేశ్వరరావు, బాలాజీ, మండల సమైక్య సిబ్బంది,



గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు సభ్యులు

కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

ముండ్లమూరు: గాడ్సేలను నిలేయడమే గాంధీకి నిజమైన నివాళి అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులు అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం ముండ్ల మూరులో ప్రజాసంఘాల నాయకులు మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు స్వాతంత్ర్యోద్యమ సారథిగా గాంధీ పేరుగాంచారని అన్నారు. హిందూ-ముస్లిం ఐక్యత కోసం, అణగారిన తరగతుల అభ్యున్నతి కోసం పాటు పడ్డారని కొనియాడారు. గాంధీ మత సామరస్యం గురించి చెప్పిన మాటలూ ఆచరణా నచ్చని నాథూరాం గాడ్సే ఆయనను 1948 జనవరి 30వ తేదీన దారుణంగా కాల్చి చంపాడని అన్నారు. ప్రస్తుతం అనేకమంది గాడ్సేలు తయారయ్యారని, వీరిని నిలువరించడమే గాంధీకి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోడపాటి హనుమంతరావు, సత్యం, నన్నం రామాంజనేయులు, కూడలి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

పర్చూరు: మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా కొట్లబజారులోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ సెక్రటరీ మామిడిపాక హరిప్రసాదరావు, తవ్వ భావన్నారాయణ, కాసా అజయ్, పొత్తూరి వెంకటేశ్వరరావు, తెలనాకుల కమలాకరరావు, లింగేశ్వరరావు, రంగా పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతులు

ప్రజాశక్తి-పర్చూరు

మండలంలోని ఉప్పుటూరు జెడ్‌పి హైస్కూల్లో గత సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. గ్రామానికి చెందిన రిటైర్డ్ ఇంజనీర్ స్వర్గీయ పాలేరు సుబ్బారావు గతంలో పాఠశాలకు రూ.లక్ష ఫిక్స్‌డు డిపాజిట్ చేశారు. ఆ మొత్తానికి వచ్చే వడ్డీని 10వ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అందజేస్తున్నట్లు సుబ్బారావు కుమారుడు డాక్టర్ పాలేరు శ్రీనివాస్ తెలిపారు. పాఠశాల హెచ్‌ఎం జి వసుంధర దేవి ఆధ్వర్యంలో అత్యధిక మార్కులు సాధించిన ఎం త్రినాథ్‌కు రూ.5 వేలు, 2వ బహుమతి షేక్ బషీరుల్లాకు రూ.3 వేలు, 3వ బహుమతిగా ఐ ఈశ్వరికి రూ.2 వేల చొప్పున అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమ కుటుంబం ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. కార్యక్రమంలో సిఆర్‌పి సాయికుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఖజానాధికారిని కలిసిన ఉద్యోగులు

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి ఉప ఖజానా కార్యాలయంలో మంగళవారం వార్షిక సాధారణ తనిఖీలో భాగంగా జిల్లా ఖజానాధికారి శివ కామేశ్వరిని ఏపీ ఎన్జీవో అధ్యక్ష కార్యదర్శులు కిరణ్‌కుమార్, రమేష్‌బాబు, కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి ఏడుకొండలు, కె రవికుమార్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పంగులూరు



కోటపాడు గ్రామ టిడిపి నాయకులతో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

రాష్ట్రంలో వైసిపి పాలనతో అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని అద్దంకి శాసన సభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని కోటపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో, జొన్నతాలిలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రవికుమార్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, నలిగి పోతున్న ప్రజలకు న్యాయం జరిగేలా, మద్దతు ఇచ్చేలా, గ్రామస్థాయిలో పోరాటం చేయాలని కార్యకర్తలను కోరారు. జగన్ రెడ్డి తన అసమర్ధ, స్వార్థపూరిత విధానాలతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దెబ్బతీశారని, ఇందుకు ప్రతిగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అంతా ఐకమత్యంతో పనిచేసి సైకో ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల్లో ఓటర్ల జాబితాలను తారుమారు చేసే అవకాశం ఉందని, అధికార పార్టీ ఎన్నికల్లో చేసే అక్రమాలను ఎదుర్కోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కోటపాడు మాజీ సర్పంచ్ తాటి చిన సుబ్బారావు, మాజీ ఎంపీటీసీ గడ్డం నాగేశ్వరరావు, గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు గుంటుపల్లి రాధాకృష్ణమూర్తి, పేర్ని వీరనారాయణ, మాజీ సొసైటీ అధ్యక్షులు పేర్ని లక్ష్మీనారాయణ, గ్రామ మాజీ సర్పంచ్ గోరంట్ల నాగేశ్వరరావు, రావులసింగరకొండ, గుంటుపల్లి పెద్ద ఆంజనేయులు, వీరగంధం రంగారావు, వీరంగం చంద్రమౌళి, గుంటుపల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

లెనిన్ ఆశయాలతో ముందుకు సాగాలి: సిపిఎం

ప్రజాశక్తి-చీరాల

శ్రామిక, కార్మికుల జీవితాలలో వెలుగు నింపేలా కష్టజీవుల పక్షాన అండగా నిలబడి వారిని చైతన్యవంతులుగా చేసి ఐక్యపోరాటాలతో ముందుకు సాగి విజయాలు సాధించిన కామ్రేడ్ లెనిన్ ఆశయాలను అందరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వై సిద్దయ్య అన్నారు. పట్టణంలోని స్థానిక ఎస్‌జె రంగనాయకులు కళ్యాణ మండపంలో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర నాయకులు వై సిద్ధయ్య హాజరై మాట్లాడారు. లెనిన్ ఎదుర్కున్న అనేక విషయాలలో నిర్దిష్ట పరిస్థితులను నిర్దిష్టంగా అధ్యయనం చేయటం ఆయన



మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర నాయకులు వై సిద్ధయ్య

ప్రత్యేకత అన్నారు. 1890లో విప్లవం ప్రారంభించగా వియత్నాంలో 1917 అక్టోబర్‌లో సుమారు 27 సంవత్సరాల తర్వాత జయప్రదం అయ్యిందని అన్నారు. రష్యాలో విప్లవం సాధించుకున్న కార్మికులు చేసే పనికి పని గంటలను నిర్ణయం చేసి అమలు చేశారని సమాజంలో ఎదుర్కొంటున్న శ్రామిక సమస్యలపై లెనిన్ ఆశయాలను కొనసాగిస్తూ ఐక్య కార్యాచరణతో విజయం సాధించు కోవాలని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక దేశంలో పెట్టుబడిదారులు, మతోన్మాదం తీవ్రంగా పెరిగింది అన్నారు. లెనినిజం అందరూ అర్థం చేసుకోని అవగాహన పెంచుకోవాలని అన్నారు. ముందుగా లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సిపిఎం కార్యదర్శి ఎన్ బాబురావు అధ్యక్షతన జరిగిన లెనిన్ వర్ధంతి సభ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పి కొండయ్య, ఎం వసంతరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి : మంత్రి

ప్రజాశక్తి-కొండపి

విద్యార్థులు కష్టపడితే చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ విద్యార్థులకు సూచించారు. కొండపిలోని సీతారామకల్యాణమండపంలో విజయసాధన కార్యక్రమంలో భాగంగా పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా కొండపి, పొన్నలూరు, మర్రిపూడి మండలాలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరిల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించాలనే లక్ష్యంతోనే తన స్వంత నిధులు రూ.5 లక్షలతో పదో తరగతి విద్యార్థులకు ఇంగ్లీషు, తెలుగు మీడియంలో స్టడీ మెటీరియల్ తయారు చేయించి అందజేస్తున్నట్లు తెలిపారు. పరీక్షలు అంటేనే విద్యార్థులు టెన్షను గురువుతారని, ఎలాంటి టెన్షన్ పడకుండా పరీక్షలు రాయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి రాష్ట్ర స్థాయి ర్యాంకు కోసం పోటీపడి చదవాలన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల్లో పరీక్షల భయాన్ని తొలగించేలా కృషి చేయాలన్నారు. సిఎం జగన్ ప్రతి విద్యార్థి బాగా చదువుకునేలా బడ్జెట్‌లో 15 శాతం కేటాయించి ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో పాలకులు విద్యను దూరంగా పెట్టారని, అందువలన విద్యార్థులు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. విద్య ద్వారానే పేదరికం, వెనుక బాటుతనం పోతుందన్నారు. తొలుత సర్వస్వతి దేవి విగ్రహానికి పూజలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్య ప్రదర్శన చూపరులకు ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జడ్‌పి వైస్ చైర్మన్ యన్నాబత్తిన అరుణ, డిఇఒ వి.సుబ్బారావు, ఎంపిపిలు, స్త్రీశిశు సంక్షేమ సంఘం చైర్మన్, కొండపి జడ్‌పిటిసి మారెడ్డి అరుణకుమారి, పొన్నలూరు జడ్‌పిటిసి వెంకటేశ్వర్లు, వైసిపి మండల అధ్యక్షుడు ఆరికట్ల కోటిలింగయ్య, జి.మురళి, సర్పంచులు, ఎంఇఒలు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్


నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి శిద్దారాఘవరావు, వారి సోదరులు, కుటుంబ సభ్యులు

శ్రీవాసవీ గ్రానైట్ అధినేత

శిద్దా వెంకట సుబ్బారావు మృతి

ప్రజాశక్తి -చీమకుర్తి

మాజీ మంత్రి శిద్దా రాఘవరావు సోదరుడు, శ్రీవాసవీ గ్రానైట్ అధినేత శిద్దా వెంకట సుబ్బారావు(84) అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన గత వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైద రాబాదులో చికిత్స పొందుతున్నారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో సోమవారం రాత్రి మృతి చెందాడు. మంగళ వారం చీమకుర్తిలో వెంకట సుబ్బారావు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట సుబ్బారావు భౌతికకాయాన్ని పలువురు సందర్శించి నివాళులర్పించారు. వెంకట సుబ్బారావు కుమారులు శిద్దా హనుమంతరావు, శిద్దా సుధాకర్‌ను పరా మర్శించారు. నివాళులర్పించిన వారిలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, టిటిడి బోర్డు సభ్యుడు శిద్దా సుధీర్‌కుమార్, శిద్దా పాండురంగారావు, శిద్దా నాగేశ్వరరావు, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, శిద్దా కృష్ణారావు, కృష్ణసాయి గ్రానైట్స్ అధినేత శిద్దా హనుమంతరావు దంపతులు, యాపిల్ గ్రానైట్ అధినేత శిద్దా సూర్యప్రకాశరావు దంపతులు, శిద్దా సురేష్ దంపతులు, శిద్దా బాలాజీ దంపతులు, శిద్దా ఆంజనేయప్రసాదు, శిద్దా సాయిబాబు, శిద్దా పెద్దబాబు, టిడిపి నాయకులు కాట్రగడ్డ రమణయ్య, యడ్లపల్లి రామబ్రహ్మం, గొల్లపూడి సుబ్బారావు, కందిమళ్ళ గంగాధరరావు, గోల్డెన్ గ్రానైట్ మేనేజర్లు గిరిబాబు, ఫణికుమార్, కామాక్షి గ్రానైట్ మేనేజర్ శిద్దా శ్రీనివాసరావు, శిద్దా పవన్‌కుమార్, చల్లగండ్ల హనుమంతరావు, బొమ్మిశెట్టి కిరణ్, నూకల సుబ్రహ్మణ్యం, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఉన్నారు.

డాక్టర్ గురుబ్రహ్మంకు అంతిమ వీడ్కోలు

ప్రజాశక్తి -కనిగిరి

కనిగిరి పట్టణానికి చెందిన ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ చప్పరపు గురుబ్రహ్మం అనారోగ్యంతో సోమవారం మృతిచెందాడు. ఆయన మృతదేహాన్ని టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, టిడిపి నాయకులు, వైసిపి ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్ రెడ్డి, వైసిపి నాయకులు, సిపిఎం నాయకులు పిసి.కేశవరావు, పివి.శేషయ్య, పిల్లి తిప్పారెడ్డి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్‌కె. ఖాదర్ వలీ, ప్రసాద్, డివైఎఫ్‌ఐ నాయకుడు నరేంద్ర, ఐద్వా నాయకురాలు ఎస్‌కె. బషీరా తదితరులు సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు. డాక్టర్ గురుబ్రహ్మంకు నివాళుర్పించిన వారిలో ప్రజాసంఘాల నాయకులు, వైద్యులు, ఆర్యవైశ్య నాయకులు, వ్యాపారులు ఉన్నారు.


నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర


నివాళులర్పిస్తున్న సిపిఎం, సిఐటియు నాయకులు

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

సిఎస్.పురం : టిడిపి, జనసేన కూటమి గెలుపుకోసం కార్యకర్తలు సైనికులు కృషి చేయాలని జనసేన నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి నాగరాజు తెలిపారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో జనసైనికుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నాగరాజు మాట్లాడుతూ గ్రామాలలో జనసైనికులు రాష్ట్ర ప్రజావ్యతిరేక విధానాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొంకాల రామ్మోహన్, రామిశెట్టి సునీల్‌కుమార్, లాయర్ అనిల్, వి.సుబ్బారాయుడు, పోర్ల రాంబాబు, ఎస్.వెంకటరావు, రాజా, ఎస్. సురేష్, తోటబాబు, సాయి, వెంకటరావు, శ్రీను, నారాయణ, ప్రసాద్, సుబ్బారావు, వి.శ్రీను,వరాలు, శివ, రాము, తిరపతయ్య, అభి, కళ్యాణ్‌బాబు పాల్గొన్నారు.

ఎస్‌సి,ఎస్‌టి విజిలెన్స్ మోనిటిరింగ్ కమిటీ

ఎగ్జిక్యూటివ్ రాష్ట్ర మెంబర్‌గా మరియబాబు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం



ఎస్‌సి,ఎస్‌టి విజిలెన్స్ మోనిటిరింగ్ రాష్ట్ర కమిటీ సమావేశం విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా యర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల్లో సార్డ్స్ సంస్థ తరుపున ఎపిఎంగా పని చేస్తున్న మందా మరియ బాబును ఆ కమిటీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమించారు. ఈ సందర్భంగా మరియబాబు మాట్లాడుతూ ఇప్పటి వరకూ తాను సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ద్వారా యర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల్లో సామాజిక సేవా కార్యక్ర మాలు నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. తనకున్న అనుభవంతో రాష్ట్ర స్థాయిలో ఎస్‌సి,ఎస్‌టిల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎంపికైన మరియబాబును పలువురు అభినందించారు.

టిడిపితోనే భవిష్యత్తుకు గ్యారెంటీ : గూడూరి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

టిడిపితోనే ప్రజల భవిష్యత్ గ్యారెంటీ సాధ్యమని టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు తెలిపారు. మండలంలోని కొత్తూరు గ్రామంలో బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం మంగళవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ మహిళలకు టీడీపీ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఏరువ మల్లి కార్జునరెడ్డి, నాయకులు సుధాకర్‌రెడ్డి, మాబు, శేషాద్రి, బాబు, శ్రీనివాసులు , టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


స్థానికులతో మాట్లాడుతున్న ఎరిక్షన్‌బాబు

పురిటి పిల్లలకు రెటీనా పరీక్షలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జిల్లా భవిత కేంద్రం ఆధ్వర్యంలో యర్రగొండపాలెం లోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో పురిటి పిల్లలకు ఉచిత కంటి రెటీనా పరీక్షలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పురిటి పిల్లలకు రెటీనా పరీక్షలు నిర్వహించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటిండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, రిమ్స్ వైద్యులు, స్థానిక ప్రభుత్వ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

చక్కని ప్రణాళికతోనే విజయం సొంతమవుతుందని ఎంఇఒ ఆంజనేయులు తెలిపారు. పదోతరగతి పబ్లిక్ పరీక్షలు దష్టిలో పెట్టుకుని విద్యార్థులకు బిసిఇఎం వారు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ మెటిరియల్‌ను విద్యావనరుల కేంద్రంతో ప్రధానో పాధ్యాయులకు, సిఆర్‌పిలకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ 45 రోజులు ఒక ప్రణాళికతో చదివితే మంచి ఫలితాలు రాబట్టవచ్చునని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నందగోపాల్, జేమ్స్‌పాల్, జయచంద్ర, శ్రీకాంత్, సిఆర్‌పిలు కోటేశ్వరరావు, మూర్తి, హనుమా నాయక్ పాల్గొన్నారు.

సిఐగా రాములు నాయక్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం సిఐగా విఆర్‌లో ఉన్న రాములు నాయక్‌ను నియమిస్తూ గుంటూరు రేంజ్ డీఐజీ పాలరాజు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకూ ఇక్కడ సిఐగా పని చేస్తున్న మారుతీకృష్ణను గుంటూరు విఆర్‌కు పంపిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

రాష్ట్రానికి మంచి పేరు తేవాలి

టంగుటూరు : విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ఆడి రాష్ట్రానికి తద్వారా దేశానికి మంచి పేరు, ప్రతిష్టలు తీసుకురావాలని క్రీడల అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సురేందర్ రెడ్డి సూచించారు. మండల పరిధిలోని జమ్ములపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో రాష్ట్రస్థాయి రెజ్లింగ్ క్రీడా పోటీలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుంచి 250 మంది క్రీడాకారులు ఈ పోటీలకు హాజరైనట్లు తెలిపారు. తొలుత క్రీడాకారులను నిర్వాహకులకు ఫిజికల్ డైరెక్టర్లు పరిచయం చేశారు. అనంతరం రెజ్లింగ్ క్రీడలో తర్ఫీదు ఇస్తున్న ఫిజికల్ డైరెక్టర్ అశోక్ బాబును ఆ అభినందించారు. ఈ కార్యక్రమంలో బెజవాడ హరిబాబు, జిల్లా కార్యదర్శి సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాల్గొన్నారు.


రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న బూచేపల్లి

రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రజాశక్తి-దర్శి

రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఇతరుల ప్రాణాలు కాపాడాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌బూచేపల్లి వెంకాయమ్మ, వైసిపి దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. స్థానిక డిగ్రీ కళాశాలలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని పరిషత్ బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి పారంభించారు. ఈ సందర్భంగా 52మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బూచేపల్లి నందిని, సొసైటీ చైర్మన్ రమేష్, వైస్ చైర్మన్ హరి, వైస్ ఎంపిపి సోము దుర్గారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ సావిత్రి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం ఏరియా గ్రామీణ వైద్యుల సంఘం నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా షేక్ వలీసాహెబ్, అధ్యక్షుడిగా పల్లెపోగు జాషువ, ప్రధాన కార్యదర్శిగా ఊడల మల్లికార్జునరావు, కోశాధికారిగా పఠాన్ ఇస్మాయిల్ ఖాన్, ఉపాధ్యక్షులుగా కె.చిన్నబాబు, ఎం.వెంకటేశ్వర్లు, ఈర్ల కోటి, సహాయ కార్యదర్శులుగా బత్తుల కాటంరాజు, గురవయ్య, బాలకోటి, సహ కోశాధికారిగా నక్కా వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శిగా టంగుటూరి సత్యనారాయణ, క్రమ శిక్షణా సంఘం సభ్యులుగా మస్తాన్‌రెడ్డి, శ్యాంసన్,సుధాకర్, జిల్లా కమిటీ సభ్యులుగా సుబ్బరామయ్య, షేక్ షఫీ, తిరుమలయ్య, రమేష్ ఎన్నికయ్యారు. మరో ఏడుగురు కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఉమ్మడి గుంటూరు జిల్లా గురిజాలలో ఫిబ్రవరి 3, 4తేదీల్లో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర 10వ మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఎన్. నాగరాజు తెలిపారు. ఈ మహాసభలు రైతులు, కూలీలు భారీగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. శింగరాయకొండలో మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు కె.నాంచార్లు, జిల్లా నాయకుడు వైవి.బాబూరావు, మండల నాయకులు జగన్నాథ బ్రహ్మయ్య, కె.నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నాయకులకు శిక్షణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

టిడిపి క్లస్టర్ యూనిట్, బూత్ ఇన్‌ఛార్జులకు స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్లు చేకూరి సుబ్బారావు, పయ్యావుల ప్రసాద్ మాట్లాడుతూ ఓటర్ల వెరిఫికేషన్‌లో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల : స్థానిక టిడిపి కార్యాలయంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జులకు ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఓటర్ వెరిఫికేషన్‌లో అప్రమత్తంగా ఉండాలన్నారు. బూత్ పోల్ మేనేజ్‌మెంట్ అంశాలను వివరించారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

మద్దిపాడు : టిడిపి మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని టిడిపి మండల అధ్యక్షుడు మండవ జయంతి బాబు తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులు, కార్యకర్తలకు ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలకులు చౌటా శ్రీనివాసరావు, నాగినేని రామకష్ణ , మానం రమేష్, అనంతవరం దేవా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండవ జయంత్, రామక్రిష్ణ మాట్లాడుతూ బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ ,మహా శక్తి పథకం,అమ్మ వందనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ,యూనిట్ ,బూత్ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

సైడు కాలువలు నిర్మించాలని వినతి

దర్శి : దర్శి అద్దంకి రోడ్డులోని ఆర్‌టిసి బస్టాండ్ సమీపాన ఒకటో లైన్‌లో సైడు కాలువలు లేక ఇబ్బంది పడుతున్నామని, సైడు కాలువలు నిర్మించాలని కోరుతూ స్థానికులు నగర పంచాయతీ చైర్మన్ పిచ్చయ్య వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తమ ప్రాంతంలో రోడ్లు వేశారని, సైడు కాలువలు లేనందున రోడ్లపై నీరు పడుతున్నట్లు ఎం.వెంకటేశ్వరెడ్డి, ఎం.సింగయ్య తెలిపారు. సైడు కాలువలు నిర్మించాలని వారు కోరారు. త్వరలో బడ్జెట్‌లో పెట్టి సైడు కాలువలు నిర్మిస్తామని నగర పంచాయతీ చైర్మన్ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, వెకట సుబ్బయ్య, అంజిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధనలో

వైసిపి ప్రభుత్వం విఫలం : కాంగ్రెస్

ప్రజాశక్తి -కనిగిరి



రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించడంలో వైసిపి, టిడిపి విఫలమయ్యాయని, ప్రత్యేక హోదా సాధించడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పిసిసి సభ్యులు పిల్లి వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు పరిస్థితులు బాగా తెలుసునని తెలిపారు. 2014 ఎన్నికల్లో ప్రత్యేక మోదా సాధిస్తామని టిడిపి అధికారంలోకి వచ్చినట్లు తెలిపారు.అయితే టిడిపి ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించలేయింది. అప్పటి ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల్లో 25 ఎంపీలను ఇవ్వండి కేంద్రం మెడలు వంచి రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధిస్తానని ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకొని ముఖ్య మంత్రి అయినట్లు తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించ లేదన్నారు. గత పది సంవత్సరాలుగా టిడిపి, వైసిపి బిజెపితో దోస్తీ చేసి రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టి వ్యక్తిగత స్వలాభం చూసు కుంటున్నట్లు తెలిపారు. బిజెపి వద్దని ఆంధ్ర ప్రజలు తిరస్కరిస్తే వీళ్ల మాత్రం బిజెపితో దోస్తీ చేయడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తే పెట్టుబడులు వస్తాయన్నారు. తద్వారా పరిశ్రమలు కూడా ఏర్పాటు చేస్తారని తెలిపారు.

టిక్కెట్ల మంట.. అభూత కల్పనే..

- టిడిపి అభ్యర్థిగా 'కందుల'
- మాజీ జడ్‌పిటిసి రామిరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

తెలుగుదేశం పార్టీ మార్కాపురం నియోజకవర్గ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోతున్నారని, ఆయన విజయం కోసం తామంతా కష్ట పడతామని ఆయన సోదరుడు, మాజీ జడ్‌పిటిసి కందుల రామిరెడ్డి వెల్లడిం చారు. ఓ దినపత్రికలో (ప్రజాశక్తిలో కాదు) కందుల ఇంట టిక్కెట్ల మంట అనే శీర్షికతో వచ్చిన కథనంపై కందుల రామిరెడ్డి స్పందించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ కుటుంబంలో ఎలాంటి విబేధాలు లేవన్నారు. చిచ్చు పెట్టేందుకు అధికార పార్టీకి చెందిన ఓ పత్రిక తీవ్రంగా శ్రమిస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో కుటుంబాల్లో ఏదోరకంగా కుమ్ములాటలు పెట్టి వైసిపి గెలవాలని చూస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో మార్కాపురం నియోజకవర్గ అభ్యర్థిగా కందుల నారాయణరెడ్డి పేరుతో మాజీ సిఎం చంద్రబాబు త్వరలో ప్రకటించ బోతున్నట్లు చెప్పారు. జనసేనతో కూడా తమకుఎలాంటి ఇబ్బందులు లేవన్నారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ కార్యదర్శి తాళ్లపల్లి వెంకట సత్యనారాయణ, టిడిపి నాయకులు కనిగిరి బాలవెంకటరమణ, పిహెచ్ .ఖాన్, బొగ్గ శేఖరరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కందుల రామిరెడ్డి

'నిజం గెలవాలి'ని జయప్రదం చేయాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-టంగుటూరు

టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి నిర్వహిస్తున్న నిజం గెలవాలి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య కోరారు. స్థానిక టోల్ ప్లాజా సమీపంలోని దామచర్ల కంపెనీ వద్ద టిడిపి నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టుతో తల్లడిల్లి మతి చెందిన టిడిపి కుటుంబ సభ్యులను నారా భువనేశ్వరి బుధవారం పరామర్శించనున్నట్లు తెలిపారు. టంగుటూరులో మధ్యాహ్నం 3:30 గంటలకు,కొండపి మండలం కె ఉప్పలపాడులో సాయంత్రం 4:30 గంటలకు బాధిత కుటుంబాలను పరామర్శించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు మండల టిడిపి అధ్యక్షుడు కామని విజయకుమార్, పట్టణ అధ్యక్షుడు కామని నాగశ్రీను, తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి చదలవాడ చంద్రశేఖర్, టిడిపి నాయకులు ఈదర ప్రభాకర్, పిడుగురాళ్ల సురేష్ బాబు పాల్గొన్నారు.

దర్శి : దర్శి నియోజకవర్గంలో బుధవారం నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా నారా భువనేశ్వరి పర్యటించనున్నారు. ఈ పర్యటనను జయప్రదం చేయాలని టిడిపి నియోజకవర్గ పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మంచౌదరి కోరారు. దర్శి నియోజకవర్గంలో దర్శి, మండ్లమూరు మండలంలోని సింగన్నపాలెం, తూర్పు గంగవరంలోని తేజ వృద్ధాశ్రమంలో భువనేశ్వరి పర్యటించనున్నట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగా తాళ్లూరు మండలం తూర్పుగంగవరం పరిధిలోని గుంటిగంగ వద్ద నున్న తేజ వృద్ధాశ్రమం వద్ద నాయకులతో కలిసి ఏర్పాట్లు మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా బ్రహ్మంచౌదరి చంద్రబాబుపై కేసులు పెట్టిజైలులో ఉంచినప్పుడు అభిమానులు తట్టుకోలేక మరణించారని,బాధిత కుటుంబాలను ఓదార్చేందుకు వస్తున్నారని నారా భువనేశ్వరి వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షుడు చిట్టే వెంకటేశ్వర్లు, బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, కూరపాటి శ్రీను, నగర పంచాయతీ చైర్మన్ పిచ్చయ్య, వైస్ చైర్మన్ స్టీవెన్, కార్యనిర్వాహక కార్యదర్శులు రమేష్, వల్లభనేని సుబ్బయ్య, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి బడే, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి గొర్రెపాటి వేణుబాబు, కొండారెడ్డి, గొర్రెపాటి వేణు, ఆర్.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



టిడిపి నాయకులతో మాట్లాడుతున్న దామచర్ల సత్య

బడ్జెట్ అంచనాలు తయారు చేయాలి : చైర్మన్

ప్రజాశక్తి-దర్శి

2024-25 సంవత్సరానికి బడ్జెట్ అంచనాలు, సమస్యలపై ఇవ్వాలని నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య కోరారు. నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిచ్చయ్య మాట్లాడుతూ గతేడాది బడ్జెట్ నిల్వలతో పాటు ఈ ఏడాది అంచనాలు తయారు చేయాలని ప్రతిపాదించారు. 2023-24 సంవత్సరం బడ్జెట్‌లో ప్రారంభ నిల్వ రూ.15,5900,245 కాగా గతేడాది ఖర్చులు పోగా రూ.8 కోట్ల 53 లక్షల 53వేల 635 రూపాయలు నిల్వ ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది 2024-25 బడ్జెట్ కూడా అంచనాల కోసం కౌన్సిల్‌లో ఆమోదించినట్లు ఆయన తెలిపారు. మొత్తం ఇవిధ రకాల పనులు, ఖర్చులు అంచనాలు తయారు చేసేందుకు కౌన్సిల్ ఆమోదించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ కమిషనర్ మహేశ్వరరావు బడ్జెట్‌ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు స్టీవెన్, తలారి కోటయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగానికి.. నేతాజీ ఇనిస్టిట్యూట్ విద్యార్థి

ప్రజాశక్తి-మార్కాపురం

ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ విడుదల చేసిన మల్టీ టాస్కింగ్ స్టాఫ్ ఫేజ్-2 ఫలితాలలో మార్కాపురం పట్టణంలోని నేతాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సెంటరులో శిక్షణ పొందిన దూదేకుల ఖాదర్‌వలి ఎంటిఎస్ ఉద్యోగానికి ఎంపికైనట్లు నేతాజీ ఇనిస్టిట్యూట్ గౌరవ సలహాదారుడు కొత్తేర్వ కాశిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఖాదర్‌వలికి అభినందన నిర్వహించి ఘనంగా సన్మానించారు. ఖాదర్‌వలిని అభినందించిన వారిలో అధ్యాపక బందం తారక్, శేషు, రమణారెడ్డి, గౌతమ్, వీరభద్రారెడ్డి, ఫణికుమార్, ఫణింద్రారెడ్డి తదితరులు ఉన్నారు.



ఖాదర్‌వలి

పాదయాత్రకు ఘన స్వాగతం

ప్రజాశక్తి-పొదిలి

వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయాలని కోరుతూ జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ నాయకుడు ఇమ్మడి కాశీనాథ్ చేపట్టిన పాదయాత్రకు పొదిలిలో ఘన స్వాగతం లభించింది. టిడిపి, జనసేన ఆధ్వర్యంలో మార్కాపురం అడ్డరోడ్డు వద్ద కార్యకర్తలు బాణసంచా కాల్చి ఘన స్వాగతం పలికారు. పెద్దబస్టాండ్ సెంటర్‌లో టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనకనమిట్ల : టిడిపి-జనసేన కూటమి అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజానీకానికి నీరు అందిస్తామని జనసేన పార్టీ మార్కాపురం ఇన్‌ఛార్జి ఇమ్మడిశెట్టి కాశీనాథ్ అన్నారు. తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరుతూ చేపట్టిన పాదయాత్ర మంగళవారం కొనకనమిట్ల మండలంలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా స్థానిక నాయకులు పాదయాత్రకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఫీ, ఉల్లాఖాన్, చేతల శ్రీనివాసులు, కృష్ణ సింగ్, హరీష, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు అన్నదానం

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండకు చెందిన పాత్రికేయుడు శ్రీనివాస్‌రెడ్డి అల్లుడు ఉగ్గుమూడి జస్వంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పాత శింగరాయకొండ పంచాయతీ పరిధిలో తాతయ్య గిరిజన కాలనీవాసులకు మంగళవారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవా సహాయకుడు పంతగాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రాధాకృష్ణారెడ్డిని కలిసిన 'దద్దాల'

ప్రజాశక్తి -కనిగిరి

మాజీ కేంద్రమంత్రి పులి వెంకటరెడ్డి కుమారుడు పులి రాధాకష్ణారెడ్డిని వైసిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు.జగనన్న ఆశయాలకు అనుగుణంగా కనిగిరి నియోజకవర్గంలో తిరిగి వైసీపీ జండా ఎగరేసేందుకు ప్రతి ఒక్కరూ వైసిపికి అండగా నిలవాలని కోరారు. కనిగిరి అభివద్ధి కోసం కషి చేస్తానని సహకారం అందించాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి ఆదేశాలకు కట్టుబడి పార్టీ నియమించిన అభ్యర్థికి సంపూర్ణంగా సహాయం సహకారం అందిస్తామని పులి రామకష్ణారెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కనిగిరి జడ్‌పిటిసి మడతల కస్తూరి రెడ్డి, వైసిపి నాయకులు గోవర్ధన్ రెడ్డి, చింతం శ్రీనివాసులు, బత్తుల మాల్యాద్రి, అరుణోదర్, గొబ్బిళ్ళ శ్రీనివాసులు, కాసిం, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

మహాత్మా గాంధీకి ఘన నివాళి

ప్రజాశక్తి-పొదిలి

మత సామరస్యానికి కృషిచేయటమే మహాత్మా గాంధీకి మనం అర్పించే నిజమైన నివాళి అని సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.రమేష్ అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా పొదిలి-1 సచివాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి సిఐటియు ఆధ్వర్యంలో పూలదండ వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని పాటిస్తూ తుది శ్వాస వరకు మత సామరస్యం కోసం కషిచేసిన మహనీయుడు మహాత్మాగాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి.కోటేశ్వరావు, ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు డి.సుబ్బయ్య, కెవి.నరసింహం, వెలుగొండయ్య, కిరణ్, కోటేశ్వరమ్మ, చెన్నయ్య పాల్గొన్నారు.

చీమకుర్తి : లయన్స్‌క్లబ్ ,మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి నిర్వహించారు.స్థానిక జవహర్ నర్సింగ్ హోంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ జవహర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు,ఒంగోలు గెలాక్సీ అధినేత చలువాది బదరీ నారాయణ, లయన్స్‌క్లబ్ డైరక్టర్ చలువాది రమేష్, లయన్స్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నూనె హేమసుందరావు, అంజిరెడ్డి, కోశాధికారి చలువాది పార్ధసారధి, సుదర్శన గ్రానైట్ అధినేత నూనె వెంకట సుబ్రహ్మణ్యం, యుటిఎఫ్ జిల్లా నాయకులు నల్లూరి వెంకటేశ్వరరావు, ఎస్‌కె.శిలార్,పి.దేవదాజు, ఎస్‌కె. అక్బర్, చలువాది శ్రీను, లయన్స్‌క్లబ్ నాయకులుఅంజిరెడ్డి,వడ్డికాసులు పాల్గొన్నారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా దాచూరి రామిరెడ్డి యుటిఎఫ్ కార్యాలయానికి మైక్ సౌండ్ సిష్టం అందజేశారు. ఇద్దరు పేద మహిళలకు కుట్టుమిషన్లు అందజేశారు. ఓ పేద ఇంజినీరింగ్ విద్యార్థికి ల్యాప్‌ట్యాప్ అందజేశారు.ఓ పేద వ్యక్తికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5000,పేద విద్యార్థికి కాలేజి ఫీజు నిమిత్తం రూ. 5వేలు అందజేశారు. 108 మార్చురీ బాక్స్ ఉచిత సర్వీసుకు రూ.75, 000 అందజేశారు. ఇలపావులూరి పాఠశాలకు బీరువా అందజేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ముగ్గురు విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు. రామతీర్థం గోశాలకు రు.10వేలు,పేద వ్యక్తికి ఇంటి నిర్మాణానికి రూ.10,000, కేన్సర్ బాధితుడికి రూ.3వేలు, ఎస్‌కెఆర్ బధిరుల పాఠశాలకు రూ.2వేలు అందజేశారు.చీమకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి బెడ్‌షీట్లు అందజేశారు.



సిఎస్‌పురంలో నివాళులర్పిస్తున్న నాయకులు



పొదిలిలో నివాళులర్పిస్తున్న నాయకులు

కొనకనమిట్ల : మండల పరిధిలోని చిన్నారికట్ల సచివాలయం మహాత్మా గాంధీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధి నిర్మూలన అవగాహన కార్యక్రమం వైద్యాధికారి డాక్టర్ పధ్వీరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పధ్వీరాజ్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి నిర్మూలన గురించి సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇఒ శ్రీమన్నారాయణ, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

పిసిపల్లి : మండలంలోని పడమటిపల్లి ఉన్నత పాఠశాలలో గాంధీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కె.శ్రీనివాసరెడ్డి, ఎంఇఒ-2 ఆర్.శ్రీనివాసులు, ఎంపిపి అత్యాల జఘన్య, ఉపాధ్యాయుడు వై.శ్రీనివాసాచారి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సిఎస్.పురం : చిన్నప్ప నాయనపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు షేక్ చాంద్‌బాషా ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది దుర్గాప్రసాద్, మాధవి, లక్ష్మి, షరీఫ్, మధు పాల్గొన్నారు.

సిఎస్ పురంరూరల్ : కొందరు గాంధీని నిందిస్తూ గాడ్సేను పూజించే ప్రయత్నం చేస్తున్నారని అది ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదమని సిపిఎం మండల కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో గాంధీ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్.తిరుపతి రెడ్డి, ఊసా రాజ్యలక్ష్మి, గుర్రం లక్ష్మయ్య, చిట్లా బాలనారాయణ, షేక్ నాయబ్ రసూల్, బత్తుల వెంకటయ్య, వై.నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.


కనిగిరిలో నివాళులర్పిస్తున్న నాయకులు

కనిగిరి : మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక ట్రెజరీ కార్యాలయం వద్ద నున్న గాంధీ విగ్రహానికి వైసిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ పూలమాలవేసి నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో పిడిసిసి బ్యాంక్ ఛైర్మన్ ప్రసాద్ రెడ్డి, కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, జడ్‌పిటిల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మడతల కస్తూరి రెడ్డి,ఎంపిపి దంతలూరి ప్రకాశం, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ సూరసాని మోహన్ రెడ్డి, పిసిపల్లి మండల వైసిపి కన్వీనర్ బొర్రారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చింతం శ్రీను , వైసిపి నాయకులు ఓకే రెడ్డి, కటికల వెంకటరత్నం, పిల్లి లక్ష్మీనారాయణ, గొబ్బిళ్ళ శ్రీను , గోవర్ధన్ రెడ్డి దాదిరెడ్డి మాలకొండారెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు నాయకులు తదితరలు పాల్గొన్నారు.

కొండపి : మహ్మాతాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి సిపిఎం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కెజి.మస్తాన్ మాట్లాడుతూ వివిధ మతాలు ఉన్న మన దేశం వైవిధ్యాన్ని పరిరక్షించుకుంటూనే ప్రజలందరినీ భాగస్వాములు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం వందనం, వై. కోటేశ్వరరావు, పూర్ణమ్మ పాల్గొన్నారు.

పామూరు : గాంధీజీ కలలు కన్న స్వరాజ్య స్థాపన కోసం అందరూ కృషి చేయాలని టిడిపి అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తెలిపారు. గాంధీ వర్ధంతి సందర్భంగా నెల్లూరు రోడ్డులోని గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బొల్లా నరసింహారావు, మౌలాలి, శంకర్, అడసుమల్లి ప్రభాకర్, ప్రసాద్ రెడ్డి, అమీర్ బాబు, ఇరి కోటిరెడ్డి, షేక్ మౌలాలి, రహంతుల్లా, సత్యనారాయణ, హజరత్ పాల్గొన్నారు.

యర్రగొండపాలెం : గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు చీదెళ్ల నాగేశ్వరరావు, ఐవి.సుబ్బారావు, ఐవి.ప్రసాద్, సంతోష్, సూరె వెంకటస్వామి, గోళ్ల సుబ్బారావు, సుగ్రీవు చిన్న మస్తాన్‌రావు, లక్ష్మీనారాయణ, గంజివారిపల్లి సర్పంచి దుగ్గెంపూడి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు మంగళవారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ కోఆర్డినేటర్ అశోక్ బాబు, ఎంపిడిఒ జమిఉల్లా, జరుగుమల్లి ఎంఇఒ శ్రీను , పీడీలు, ప్రసాద్, జంషీర్, చంద్రశేఖర్, కిరణ్ ,వెంకట్రావు హజరత్తయ్య, కరుణాకర్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

‘కుష్టు’ నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి- శింగరాయకొండ

శింగరాయకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చైతన్య కష్ణ ఆధ్వర్యంలో కుష్టువ్యాధి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దిరేంద్రర్ మాట్లాడుతూ ఈనెల 30 నుంచి ఫిబ్రవరి 13 కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్ , డాక్టర్ వంశీధర్, డాక్టర్ లీనా రేఫెల్ , దామా వెంకటేశ్వర్లు, సాంబశివరావు, శ్రీనివాసులు రెడ్డి, ఆరోగ్య పర్యవేక్షకులు సయ్యద్ మసూద్ అలీ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



నిరసన తెలుపుతున్న కార్మికులు

ఎంపిడిఒకు వినతి

ప్రజాశక్తి-దర్శి

పారిశుధ్య కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలని సిఐటికు దర్శి నియోజకవర్గ కార్యదర్శి తాండవ రంగారావు కోరారు. పారిశుధ్య కార్మికులకు 10 నెలల బకాయి వేతనాలు చెల్లించాలని కోరుతూ మంగళవారం నిరసన తెలిపారు. అనంతరం ఎంపిడిఒకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ 15రోజుల లోపు కార్మికులకు వేతనాలు చెల్లిస్తామన్నారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, బాలయ్య, తిరుపతమ్మ, వెంకటస్వామి, ప్రసాద్, బాబబూరావు, మంగమ్మ, కోటయ్య, బాలగురవయ్య, ఆదిలక్ష్మీ పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యశాల సందర్శన

ప్రజాశక్తి -కనిగిరి

రాష్ట్రంలోని పేద ప్రజలకు కనీసం వైద్య సేవలు అందించలేని దుస్థితిలో జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉందని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కదిరి భవాని విమర్శించారు. కనిగిరి ప్రభుత్వ వైద్యశాలను మంళవారం సందర్శించారు. ఈ సందర్భంగా రోగులను పరామర్శించారు. అనంతరం భవాని మాట్లాడుతూ కనిగిరి ప్రభుత్వ వైద్యశాలలో అనేక ఏళ్ల తరబడి మత్తు వైద్యుడి నియామకం జరగలేదు. ఫలితంగా శస్త్ర చికిత్సలు కూడా జరగటం లేదన్నారు. శస్త్ర చికిత్సలు చేసే వైద్యులు ఉన్నప్పటికీ మత్తు వైద్యులు లేని కారణంగా ప్రైవేటు వైద్యశాలలను ఆశ్రయించాల్సి వస్తుందన్నారు. దీంతో అప్పుల పాలై పేదలు అవస్థలు పడుతున్నారన్నారు. జగనన్న ప్రభుత్వంలో అందరికీ మంచి జరుగుతుందని ఆ పార్టీ నాయకులు ప్రచారం చేస్తున్నాదరని, అయితే ఆ మంచి ఎక్కడో కనిపించడం లేదని ఆమె ఎద్దేవా చేశారు. పేదలకు మెరుగైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా ప్రజలకు మంచి జరిగేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలోఎ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్లు ఆరోగ్యంగా ఉండాలి

ఆర్‌టిఒ అమర్‌నాయక్

ప్రజాశక్తి-మార్కాపురం

ప్రయాణికుల ప్రాణాలు డ్రైవర్ల చేతిలో ఉంటాయని, డ్రైవర్లు తమ ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పరీక్షించుకోవాలని ఆర్‌టిఒ బి.అమర్‌నాయక్ కోరారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే డ్రైవింగ్‌పై శ్రద్ధ చూపుతారన్నారు. ప్రమాదాల నివారణలో ఇదో భాగమన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆర్‌టిఒ కార్యాలయ ప్రాంగణంలో మార్కాపురం పట్టణంలోని వివిధ రకాల వాహనాల డ్రైవర్లందరికీ ఉచిత మెడికల్ క్యాంపు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవర్లంతా ప్రమాదాల నివారణకు ఎలా వ్యవహరించాలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎ.మాధవరావు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసాద్, డాక్టర్ కె.వెంకటేశ్వర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి-సిఎస్.పురం

మండల పరిధిలోని కదిరి బాబూరావు వ్యవసాయ కళాశాలలో ఇటీవల నియోజక వర్గ స్థాయిలో ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ పోటీలు పాల్గొన్న పలువుకు క్రీడా కారులు ప్రతిభ చూపి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మహిళల షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో కదిరి బాబూరావు వ్యవసాయ కళాశాలకు చెందిన కె.కప, ఎ.వెన్నెల ప్రతిభ చూపి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.విజేతలకు మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్‌గఫార్, విద్యాసంస్థల వ్యవస్థాపకుడు, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు, కళాశాల ఛైర్మన్ ప్రకాశరావు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కదిరి పార్ధసారథి, డీన్స్ డాక్టర్ ఎన్.త్రిమూర్తులు, డాక్టర్ పి.వీరన్నగౌడ్ తదితరులు అభినందించారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న మునగాల చంద్రశేఖరరెడ్డి ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా ఇటీవల అవార్డు అందుకున్నారు. అందులో భాగంగా మున్సిపల్ వైస్ ఛైర్మన్ సిహెచ్‌జ అంజమ్మ శ్రీనివాస్, 11వ వార్డు వైసిపి ఇన్‌ఛార్జి ఎం.ఉత్తమ్‌కుమార్, 1వ వార్డు కౌన్సిలర్ మారంరెడ్డి పుష్పలత రామకృష్ణారెడ్డి, వైసిపి పట్టణ ప్రచార కమిటీ ఛైర్మన్ సయ్యద్ మయూర్ ఖాశిం ఆధ్వర్యంలో అవార్డు గ్రహీత చంద్రశేఖరరెడ్డిని మంగళవారం సత్కరించారు.

జీవనోపాధికి సూర్యశ్రీ ట్రస్ట్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు సూర్య శ్రీ దివ్యంగుల చారిటబుల్ ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ బాషా ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలోని దత్తాత్రేయ కాలనీకి చెందిన వద్ధురాలు మంగమ్మకి రూ.10,500 ఆర్థిక సాయం మరియు నిత్యావసర వస్తువులను సునీత అనే దాత సహకారంతో మంగళవారం అందజేశారు. ఇక నుంచి ప్రతి నెలా మంగమ్మకి సునీత సహాయంతో పింఛన్ లాగా రూ.4 వేలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సంఘ సేవకులు మారెళ్ళ సుబ్బారావు, మన సేవ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి-పామూరు

వైసిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ పరిచయ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వైసిపి అవృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం వ్యాపారవేత షేక్ సంశూర్ బాషా ఆధ్వర్యంలో వైసిపి నాయకులకు నారాయణ యాదవ్‌కు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓమిగా రామిరెడ్డి, పామూరు పట్టణ వైసిపి అధ్యక్షుడు యాదాల వెంకట సాయి, ఎఎంసి వైస్ ఛైర్మన్ షేక్ చాంద్ బాషా, మాజీ జడ్‌పిటిసి గురవయ్య, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుంచి 'ఆడుదాం ఆంధ్ర' ప్రారంభం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఆడుదాం ఆంధ్ర జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఈనెల 31వ తేదీ నుంచి ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, జిల్లా రెవిన్యూ అధికారి పి. వెంకటరమణ, బాపట్ల ఆర్ డి ఓ జి.రవీందర్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ కె పాల్‌కుమార్, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ ఆర్‌వి శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో కె.గోపికృష్ణ పాల్గొన్నారు.

ఎప్పటికీ నిజమే గెలుస్తుంది..: ఉగ్ర

ప్రజాశక్తి-కనిగిరి



మాట్లాడుతున్న ఉగ్ర నరసింహారెడ్డి

నిజం గెలవటం ఆలస్యం అవుతుందే తప్ప.. ఎప్పటికీ నిజమే గెలుస్తుందని.. ఇందుకు ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో సుప్రీంకోర్టు తీర్పు నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మంగళవారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో అన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకుపై ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో వైసీపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ను సుప్రీంకోర్టు తోసిపుచ్చడంతో పాటు చంద్రబాబు బెయిల్ మంజూరు చేయటం హర్షించే విషయమన్నారు. టిడిపిలో క్యాంపెనర్ స్టార్లు లేరని ఐదు కోట్ల మంది ప్రజలే స్టార్ క్యాంపెనర్లు అన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

చర్చల పేరుతో బెదిరించటం బాధాకరం

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి.కొండారెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్



మాట్లాడుత్ను జివి.కొండారెడ్డి

సెర్ప్ ఉద్యోగులను చర్చల పేరుతో పిలిచి బెదిరింపులకు గురి చేయటం బాధాకరమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు సెర్ప్ ఉ ద్యోగుల జెఎసి ఆధ్వ ర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద చేపట్టిన నిర వధిక సమ్మె 8వ రోజుకి చేరుకుంది. సమ్మెకు మద్దతు తెలిపిన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కొండారెడ్డి మాట్లాడుతూ గత 8 రోజుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉద్యోగులందరూ సమ్మె చేస్తుంటే వారి న్యాయ మైన డిమాండ్ల పరిష్కారం చేయకపోగా ఆ ఉద్యోగులను చర్చల పేరుతో పిలిపించి ఉద్యో గాల్లో నుంచి తీసేస్తామని, సెర్ప్‌ను మూసి వేస్తామని బెదిరించటం బాధాకరమన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి పి.కల్పన మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం సెర్ప్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. సెర్ప్ ఉద్యోగుల డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సెర్ప్ ఉద్యోగుల జిల్లా జెఎసి నాయకులు నారాయణ, గోపీనాథ్, కష్ణ, కత్తి కళ్యాణ్, ఓ.సుధాకర్, డేవిడ్, శ్రీకాంత్, వెంకట్రావు, ద్రాక్షాయిని, స్వర్ణ, పద్మ, ఉద్యోగులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు మద్దతు తెలపాలి

నారా భువనేశ్వరి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం చంద్రబాబు పడుతున్న కష్టానికి ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి కోరారు. నగర పరిధిలోని ముక్తినూతలపాడులో 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా సూదన గుంట వెంకట్రావు కుటుంబాన్ని పరామర్శిం చారు. చెక్కు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ పాల్గొన్నారు.

చెరుకుపల్లి: చెరుకుపల్లి గ్రామానికి చెందిన కోట వెంకటేశ్వరరావు కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించి.. వెంకటేశ్వరావు సతీమణి విజయలక్ష్మికి రూ.3 లక్షల చెక్కు అందజేశారు. కార్యక్రమంలో రేపల్లె శాసన సభ్యులు అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్సీ అనూరాధ, నన్నపనేని రాజకుమారి పాల్గొన్నారు.

మర్యాదపూర్వకంగా కలిసిన నరేంద్రవర్మ



ముక్తినూతలపాడులో బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న భువనేశ్వరి

బాపట్ల: చెరుకుపల్లి విచ్చేసిన నారా భువనేశ్వరిని తెలుగుదేశం పార్టీ బాపట్ల నియోజకవర్గ బాధ్యులు వేగేశన నరేంద్రవర్మ మర్యాదపూర్వకంగా కలిశారు.

కొల్లూరు: నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొల్లూరు మండల పరిధిలోని చిలుమూరులో ఉభయ రామలింగేశ్వర స్వామి ఆలయంలో భువనేశ్వరి పూజలు నిర్వహించారు. చిలుమూరు దగ్గర మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు, కొల్లూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మైనేని మురళీకష్ణ, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కనకాల మధుసూదన్‌ప్రసాద్ తదితరులు భువనేశ్వరికి స్వాగతం పలికారు. ర్యాలీ నిర్వహించారు.

పర్చూరు: మండలంలో చిననందిపాడు గ్రామంలో మువ్వ సింగారావు కుటుంబాన్ని చంద్రబాబు సతీమణి భువనేశ్వరి పరామర్శించారు. బాధిత కుటుంబానికి రూ.3 లక్షలు ఆర్థికసాయం అందించారు. ఆమె వెంట ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ఎమ్మెల్సీ పి అనూరాధ, మాజీ ఎంఎల్ఎ బిఎన్ విజయకుమార్ ఉన్నారు.

యద్దనపూడి: ఆపదలో ఉన్న ప్రతి ఒక్క టీడీపీ కుటుంబ సభ్యుడినీ భువనేశ్వరి అన్నారు. యద్దనపూడిలో టెక్కం నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను మంగళవారం పరామర్శించారు. రూ.3 లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

నేటి నుంచి యుటిఎఫ్ రిలే దీక్షలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు చెల్లించాలని కోరుతూ మంగళవారం నుంచి రిలే నిరాహార దీక్షలు చేస్తున్నామని, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాస రావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఓవి వీరారెడ్డి, డి.ఆంజనేయులు ఓ సంయుక్త ప్రకటనలో కోరారు. బకాయిల సాధన కోసం ఈ నెల 3నుండి ధర్నాలు, ర్యాలీలు, నిరసనలు వివిధ దశలలో ఆందోళనలు నిర్వహించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తుందని, కంటితుడుపుగా పిఎఫ్ లోన్లు మాత్రమే విడుదల చేసిందన్నారు. న్యాయ బద్దంగా రావల్సిన బకాయిలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో వున్న 18 వేల కోట్ల రూపాయల బకాయిలను చెల్లించాలని, మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలని వెంటనే పరిష్కారం చేయాలన్నారు. జి.పి. యస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విదానాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 31 నుండి ఫిబ్రవరి 3వరకు ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఒంగోలు ప్రకాశం భవనం ఎదుట యు.టి.యఫ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు జరుగుతాయని తెలియజేశారు. ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని కోరారు.



మాట్లాడుతున్న కోటా నరసింహులు

'అన్నా'నే కావాలి

ప్రజాశక్తి-గిద్దలూరు

నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా 'అన్నానే కావాలి..అన్నానే రావాలి' అని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కోటా నరసింహులు అన్నారు. పట్టణంలో గిద్దలూరు మండల నాయకులు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్నాపై కొందరు బురద చల్లుతున్నారని, ఇప్పటికైనా మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో డాక్టర్ భూమా నరసింహారెడ్డి, కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బండారు నోవెల్, గోన రంజిత్, మున్సిపల్ వైస్ చైర్మన్ కాత దీపికా పాల్గొన్నారు.

మహాత్మాగాంధీకి ఘన నివాళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా



గాంధీకి నివాళులర్పిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

అహింసావాద మార్గంలో ఏదైనా సాధించు కోగలమని చాటి చెప్పిన గొప్ప వ్యక్తి జాతిపిత మహాత్మాగాంధీ అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమం మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగింది. గాంధీజీ చిత్రపటానికి కలెక్టర్ రంజిత్ బాషా, జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ పూలమాలలు వేసి. ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి పి.వెంకటరమణ, బాపట్ల ఆర్‌డిఓ జి.రవీందర్, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, కలెక్టరేట్ ఏవో కె గోపికష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు కలెక్టరేట్: మహాత్మాగాంధీ చూపిన సత్యం, అహింస వంటి మార్గాలు అందరికీ అనుసరణీయమని జిల్లా రెవెన్యూ అధికారి ఆర్.శ్రీలత తెలిపారు. మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం స్థానిక గాంధీ రోడ్డులోని గ్రామ చావడి వద్ద ఉన్న మహాత్ముని విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీవో విశ్వేశ్వరరావు, ట్రాఫిక్ డిఎస్‌పి వి.శ్రీనివాస రావు, తహశీల్దార్ మురళి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు